
నేటి దినపత్రిక


# సూర్య

www.suryaa.com


18 వ వసంతంలోకి

మెదక్



సంగారెడ్డి



సిద్దిపేట


శుక్రవారం 14 ఫిబ్రవరి 2025


# జ్ఞానాన్ని పెంచుకోవడం ఐచ్ఛికం కాదు, అవసరం

## - జాతీయ కార్యశాల ప్రారంభోత్సవంలో స్పష్టీకరించిన హెచ్.సీ.యూ ప్రొఫెసర్ ఉద్గాట



పటాన్ చెరు మేజర్ న్యూస్...జ్ఞానం నిరంతరం అభివృద్ధి చెందుతోందని, ఈ పరిణామ వేగం సంవత్సరాల నుంచి కేవలం రోజులకు చేరుకుందని, అందువల్ల మనని మనం నవీకరించుకోవడం ఇకపై ఐచ్ఛికం కాదు, అవసరం అని హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ సిబా ఉద్గాట స్పష్టీకరించారు. గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, హైదరాబాదులోని గణిత శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో 'పెద్ద భాషా నమూనాలు, ఉత్పాదక కృత్రిమ మేధస్సు అనే అంశంపై నిర్వహిస్తున్న రెండు రోజుల కార్యశాల ప్రారంభోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలనతో లాంఛనంగా ప్రారంభించిన డాక్టర్ ఉద్గాట మాట్లాడుతూ, కృత్రిమ మేధస్సు, సాంకేతికతలో వేగవంతమైన పురోగతి గురించి తెలుసుకోవాల్సిన



ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. మౌలిక అంశాలపై పట్టు సాధించడం తప్పనిసరి అయినప్పటికీ, పురోగతికి నిరంతర అభ్యాసం, విచారించే తత్త్వం అవసరమన్నారు. ఆవిష్కరణలకు కీలకం ప్రశ్నించడంలో ఉంది, ఏదైనా ఎందుకు పనిచేస్తుందో, ప్రత్యామ్నాయాలు ఎందుకు ఉన్నాయో అర్థం చేసుకోవడం అవశ్యమని డాక్టర్ ఉద్గాట వ్యాఖ్యానించారు.ప్రారంభోత్సవంలో ఆత్మీయ అతిథిగా పాల్గొన్న ఐఐటీ హైదరాబాద్ ప్రొఫెసర్ మౌనేంద్ర శంకర్ దేశర్కర్ మాట్లాడుతూ, గీతం ఇటువంటి ప్రభావవంతమైన వర్క్ షాపులను నిరంతరం నిర్వహిస్తున్నందుకు ప్రశంసించారు. ఇందులో పాల్గొంటున్న వారు కృత్రిమ మేధస్సుపై జరిగే పరిశోధన, ప్రయోగాలలో చురుకుగా పాల్గొనాలని ప్రోత్సహించారు. 'ఇది సంక్లిష్టమైన, అభివృద్ధి చెందుతున్న రంగం. కృత్రిమ మేధస్సు మానవ ఆలోచన ప్రక్రియలను ఎలా అనుకరిస్తుందో అన్వేషించడం ద్వారా, గణనీయమైన మెరుగుదల, పురోగతిని సాధించగలం. ఈ భావనలను నిజంగా అర్థం చేసుకోవడానికి ఆచరణాత్మక అనుభవం కీలకం' అని ఆయన పేర్కొన్నారు. కార్యశాల నిర్వాహకులు డాక్టర్ మోతాహార్ రెజా, ప్రొఫెసర్ బీ.ఎం. నాయుడు, గౌరవనీయ అతిథులను సాదరంగా స్వాగతించగా, సమన్వకర్తలు డాక్టర్ డి.మల్లికార్జునరెడ్డి, డాక్టర్ కె.కృష్ణ వందన సమర్పణ చేశారు. ఈ కార్యశాల నిపుణుల నేతృత్వంలో చర్చలు, ఆచరణాత్మక సెషన్ లు, సహకార అభ్యాసాలతో శుక్రవారం వరకు కొనసాగనుంది.

# ఏడుపాయల .....

# హుండీ ఆదాయం 47,33,787లక్షలు



పాపన్నపేట మేజర్ న్యూస్: పవిత్ర పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వన దుర్గ భవాని మాత ఆలయ హుండీ ఆదాయం 52 రోజులకు 47,33,787 వచ్చినట్లు , ఆలయ కార్యనిర్వాహణాధికారి చంద్రశేఖర్ వెల్లడించారు. గురువారం నాడు గోకుల్ షెడ్ లో హుండీ లెక్కింపు నిర్వహించారు, ఈ కార్యక్రమానికి దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ మరియు జువెలరీ వెరిఫికేషన్ అధికారి అంజలీదేవి హాజరయ్యారు. శ్రీ వెంకట అన్నమాచార్య సేవా ట్రస్ట్ సభ్యులు ఉండి లెక్కింపులో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో దేవదాయశాఖ సిబ్బంది సూర్య శ్రీనివాస్ శ్యామ్ ప్రతాపరెడ్డి బ్రహ్మచారి తోపాటు సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రంథాలయాన్ని సందర్శించిన జిల్లా గ్రంథాలయం చైర్మన్ అంజయ్య, డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి



నారాయణఖేడ్ మేజర్ న్యూస్: నారాయణఖేడ్ నియోజకవర్గం మున్సిపల్ పట్టణంలోని తహసిల్దార్ గ్రౌండ్ పక్కన ఉన్న గ్రంథాలయాన్ని గురువారం సంగారెడ్డి జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంజయ్య మరియు డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి సందర్శించారు అనంతరం వారు గ్రంథాలయానికి చదవడానికి వచ్చిన విద్యార్థులతో ముచ్చటించి గ్రంథాలయంలో అన్ని పుస్తకాలు అందుబాటులో ఉన్నాయా అని ఒకవేళ లేకపోతే అందుబాటులో లేని పుస్తకాలను తీసుకొని రావాలని గ్రంథాలయ అబ్జర్వర్ కి చెప్పడం జరిగింది మా ప్రభుత్వం తరఫున గ్రంథాలయానికి ఏలాంటి సౌకర్యాలు కావాలన్నా ప్రభుత్వం దృష్టికి మరియు ఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి తో కలిసి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి గ్రంథాలయం అభివృద్ధి చేస్తాం అని వారు విద్యార్థులకు హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో వారి వెంట నర్సింలు రైకోడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జగదీశ్వర్ ఖేడ్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సిద్ధారెడ్డి విద్యార్థులు కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణలో స్టేజ్ -02 అధికారుల పాత్ర కీలకం

## ● జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్




మిగతా 4లో

# పత్తి కనుగోలు లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఉండకూడదు

## : మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్



రాయికోడ్, మేజర్ న్యూస్ అందోల్ నియోజకవర్గం రాయికోడ్ మండలంలోని పత్తి కొనుగోలులో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆందోల్ మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ విమర్శించారు. ఆందోల్ నియోజకవర్గం లోని వివిధ మిల్లులలో గత కొన్ని రోజులుగా పత్తి కొనుగోలు ఆగిపోవడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు. రాయికోడ్ లోని పత్తి మిల్లు వద్ద కొన్ని రోజులుగా వేచిచూస్తున్న రైతులను గురువారం నాడు కలిసి వారి సమస్యలను ఆడిగితెలుసుకున్నారు. ప్రభుత్వ తీరు పట్ల మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ తీవ్ర ఆక్షేపన వ్యక్తం చేశారు. అనేక మంది రైతులు దాదాపు 100 లారీలు పత్తినింపుకుని మిల్లు వద్దకు వస్తే వాటిని కొనుగోలు చేసేవారు లేక మిల్లు ముందే వేచి ఉన్నాయని ఆయన అన్నారు. సాంకేతిక సమస్యను సాకుగా చూపి రైతులను సతాయించడం కరెక్ట్ కాదని ఆయన అన్నారు సాంకేతిక సమస్యలు తలెత్తితే వాటిని వెంటనే పరిష్కరించి కొనుగోలను మొదలుపెట్టాలి లేదంటే మాన్యువల్ గా అయిన కొనుగోలు చేసి రైతులకు ఇబ్బందులకు కలవకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉన్నదని ఆయన అన్నారు. గత ఏడు రోజులుగా అనేకమంది రైతులు రాత్రింబవళ్లు నడిరోడ్డు మీదే పడుకుంటూ ఇక్కడే తింటూ కాలం గడుపుతుంటే అధికారులు కనీసం పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. దాదాపు 7 రోజులుగా లారీకి 14000 కిరాయి ,అట్లాగే డ్రైవర్కు రోజుకు బత్తా కలిపి ప్రభుత్వం ,అధికారుల నిర్లక్ష్యం వల్ల ఒక్కోపత్తి రైతుకు 20వేల నష్టం వాటిల్లుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. జరుగుతున్న ఆలస్యం గురించి అధికారులకు తెలిపినప్పటికీ రేపు మాపు అంటూ దాటవేస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు . అధికారులు రమ్మంటేనే మేము పత్తి తీసుకు వచ్చామని తీసుకొచ్చాక కొనుగోలు ఆపేశారని రైతులు ఆవేదనంగా ఉన్నారని ఆయన అన్నారు. ఇప్పటికైనా అధికారులు ప్రభుత్వం స్పందించి సాంకేతిక సమస్యలు పక్కనపెట్టి ప్రత్యామ్నాయ పద్ధతిలో పత్తి కొనుగోలు చేయాలని చంటి క్రాంతి కిరణ్ డిమాండ్ చేశారు.రెండు రోజుల్లోగా సమస్య పరిష్కారం కాకపోతే రైతుల తరఫున తీవ్రస్థాయిలో ఉద్యమిస్తామని ఆయన హెచ్చరించారు ఈ యొక్క కార్యక్రమంలో రాయకోడ్ మండల అధ్యక్షుడు విటల్, తుకారం మండల్.యూత్.అధ్యక్షుడు అంజి ముదిరాజ్. వీరభద్ర టెంపుల్ మాజీ చైర్మన్ సంగమేశ్వర పాటిల్ వరం మాజీ చైర్మన్ వీర రెడ్డి , అధ్యక్షుడు అంజి నాయకులు అనిల్ , మాజీ సర్పంచ్ ప్రవీణ్ కుమార్ , కృష్ణారెడ్డి, మండల కోఆప్షన్ మెంబర్ అభేద్ పటేల్,,మాజీ గ్రామ అధ్యక్షులు ధర్మాపూర్ రాయికోడ్ గ్రామ అధ్యక్షుడు శంషాధిపూర్ రాములు తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు బసవరాజు పటేల్ సిరూర్ గ్రామ అధ్యక్షుడు అన్ని గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

# శిథిలావస్థకు చేరిన కర్చల్ గ్రామం అంగన్వాడీ కేంద్రం

**- పసి పిల్లల ప్రాణాలతో చెలగాటం.- రాయికోడ్ మండలం బీఆర్ఎస్ పార్టీ యువనాయకుడు. కర్చల్ దాడువై పవన్ కుమార్**

రాయికోడ్ మండలం కర్చల్ గ్రామంలో అంగన్వాడీ కేంద్రం సమస్యలు రాజ్యమేలుతున్నాయి అని బీఆర్ఎస్ యువనాయకుడు పవన్ కుమార్ అన్నారు. సంబంధిత శాఖ అధికారుల లోపం వల్ల అంగన్వాడీ కేంద్రం కొంటూపడుతున్నాయి. ఐసిడిఎస్ ఆధ్వర్యంలో రెండు సంవత్సరాల నుండి, మూడు సంవత్సరాల పిల్లలు, మూడు సంవత్సరాల పిల్లలు నుంచి, ఆరు సంవత్సరాల పిల్లలకు, విద్య హక్కు చట్టం ప్రకారం పూర్వ ప్రాథమిక, విద్యను అందించాలని గ్రామస్తులు కోరుతున్నారు అని బీఆర్ఎస్ యువనాయకుడు పవన్ కుమార్ అన్నారు. అంగన్వాడీ కేంద్రలను పట్టించుకునే వారే లేకపోవడంతో, కొన్ని సంవత్సరాల క్రితం నిర్మించిన అంగన్వాడీ కేంద్రం శిథిలావస్థకు చేరి భవనం పెచ్చులు ఊడి పడుతున్నాయి. పిల్లల తల్లిదండ్రులు భయపడుతున్నారు. చిన్న పిల్లలు, గర్భిణీలు, బాలింతలకు, పౌష్టిక ఆహారం



అందించడం కోసం 1999వ సంవత్సరంలో నిర్మించిన, అంగన్వాడీ కేంద్రం భవనంలో విద్య బుద్ధులు, పౌష్టిక ఆహారం, అందిస్తుండగా భవనం శిథిలావస్థకు చేరి పిల్లలు, గర్భిణీ స్త్రీలు, సిబ్బంది పై ఎప్పుడు కూలి పడుతుందోనని, గ్రామ ప్రజలు, తల్లితండ్రులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే అంగన్వాడీ భవనం పెచ్చులుడిపతున్నాయి అని గ్రామస్తులు వాపోతున్నారు. భారీ ప్రమాదం చోటు చేసుకోకముందే శిథిలావస్థలో ఉన్న అంగన్వాడీ కేంద్రం భవనాన్ని కూల్చివేసి నూతన భవనం నిర్మించాలని, విద్యార్థుల తల్లితండ్రులు గ్రామస్తులు అలాగే రాయికోడ్ మండలం బీఆర్ఎస్ యువనాయకుడు. కర్చల్ దాడువై పవన్ కుమార్ కోరుతున్నారు.

# బిఆర్ఎస్ పాలనలో ప్రజాధనం వృధా కాంగ్రెస్ నాయకులు

నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : బుధవారం మాజీ శాసనసభ్యులు భూపాల్ రెడ్డి చేసిన దొంగ ధర్నాకు ఆయా గ్రామాలకు సంబంధించిన ప్రజల ప్రెస్ మీట్ పెట్టి గతంలో బంద్రాన్ పల్లి, అనంతసాగర్,సత్యగామ, చందాపూర్, జుకల్ గ్రామల నుండి నారాయణఖేడ్ పట్టణం వరకు అసలు రోడ్డు సౌకర్యం లేకుండే కానీ గత మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల కిష్ట రెడ్డి కృషితో రోడ్డును ఏర్పాటు చేయడం జరిగింది గత పది సంవత్సరాల నుండి ఆ రోడ్డుకు కనీసం గుంతలను పూడ్చడం చతగలేదు ఈ బిఆర్ఎస్ ప్రభుత్వనికి 10 సంవత్సరాల నుండి గాడిద పళ్ళు తోమినార భూపాల్ రెడ్డి రోడ్డును వేయకుండా గతంలో మాజీ శాసనసభ్యులు పట్లోళ్ల కిష్టారెడ్డి సహకారంతో గ్రామానికి రోడ్డు మరియు బస్సు సౌకర్యం కల్పించిన ఘనత పట్లోళ్ల కిష్టారెడ్డి కి దక్కుతుంది పది సంవత్సరాల నుండి మీకు అభివృద్ధి చేయడానికి చేతకాక ఇప్పుడు ఖేడ్ నియోజకవర్గం వర్గాన్ని శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అభివృద్ధి బాటలు తీసుకుపోతున్నందుకు గాను బిఆర్ఎస్ నాయకులకు గాని మాజీ శాసనసభ్యులకు భూపాల్ రెడ్డి కి మింగుడు పడతలేదు అధికారం పోయిన మత్తులో ఏం మాట్లాడుతున్నారో మాజీ శాసనసభ్యులు కి అర్థమైతలేదు బిఆర్ఎస్ నాయకులే అంటున్నారు భూపాల్ రెడ్డి ఏం మాట్లాడుతున్నారో ఏమో ఈయన వెంట ఉంటే గ్రామాల్లోనీ ప్రజలు మనల్ని రాళ్లతో కొడతారని అందుకని ఎంతో మంది బిఆర్ఎస్ నాయకులు ఎన్నారై గుర్రపు మచ్చేందర్ వెంట వెళ్తున్నారు ఇవన్నీ తట్టుకోలేక ఏం చేయాలో తెలియక ఏదో ఒక ప్రెస్ మీట్ పెట్టి కాంగ్రెస్ పార్టీ విమర్శించడం ఎమ్మెల్యే మరియు ఎంపీ ని విమర్శించడం ప్రజలను రెచ్చగొట్టడం చేస్తున్నారు మీరు ఎన్ని కుట్రలు కుతంత్రాలు చేసిన ప్రజలు ఎట్టి పరిస్థితుల్లో మిమ్మల్ని నమ్మరు నీకు ఇంకోసారి అధికారం ఇవ్వరు అది ఏదో అదృష్టం కొద్ది ఎమ్మెల్యే అయినవు కానీ నీకు ఆ అర్హత కూడా లేదు ప్రభుత్వాన్ని అడ్డం పెట్టుకొని ఇష్టం వచ్చినట్టు ఖేడ్ నియోజకవర్గాన్ని దోచుకొని తిన్నావు భూ కబ్జాలు కానీ, కాంట్రాక్టర్ల వద్ద కమిషన్లు గానీ, జర్నలిస్టుల వద్ద ఇండ్ల స్థలాల కోసం లంచాలు గానీ, మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి కోసం లంచం గాని, ఎన్నో ఏళ్ల నుండి బిఆర్ఎస్ పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్తకు కూడా డబ్బులు ఇస్తేనే పదవి ఇస్తానని నీచపు రాజకీయం చేయలేదా భూపాల్ రెడ్డి, గ్రామాలలో మీ బిఆర్ఎస్ నాయకులు అంటున్నారు గతంలో మన మాజీ శాసనసభ్యులు భూపాల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ వాళ్ళు అని తెలుస్తే చాలు కళ్యాణ లక్ష్మి మరియు సిఎంఆర్ చెక్కులను ఆపేవారు కానీ ఇప్పుడున్న ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి పార్టీతో సంబంధం లేకుండా ప్రతి ఒక్క పేదవాడికి కళ్యాణ లక్ష్మి మరియు సీఎంఆర్ చెక్కులను అందిస్తున్నారని బిఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి గారిని పాలనను ఎంతగానో మెచ్చుకుంటున్నరు ఈ రోడ్డు సంగతి తర్వాత ఎలాగైనా త్వరలోనే ప్రభుత్వ సహకారంతో మేము రోడ్డును వేయిస్తాం, కానీ అనంతసాగర్ గ్రామంలో సిసి రోడ్డు వేయకుండానే 5 లక్షల రూపాయలను గత మాజీ సర్పంచ్ మరియు బిఆర్ఎస్ నాయకులు కలిసి దోచుకున్నారు ముందు వారితో చెప్పి ఆ రోడ్డును వేయించు నీ పక్కనే దొంగలను పెట్టుకొని వేరే వారిని దొంగ దొంగ అనడం ఎంతవరకు సమంజసం భూపాల్ రెడ్డి గారు మీకు దమ్ముంటే ప్రజల పట్ల ప్రేమ ఉంటే ఆ గ్రామంలో సీసీ రోడ్డు వేయించు పది సంవత్సరాల నుండి రోడ్డు వేయకుండా ఎన్నికల సమయం రాగానే ప్రతి గ్రామానికి రోడ్డు వేస్తామని ప్రతి గ్రామానికి రోడ్డు శాంక్షన్ అయిందని ప్రజలను మభ్యపెట్టం గత పది సంవత్సరాల నుండి రోడ్లను వేయకుండా ఏం చేసినవ్ భూపాల్ రెడ్డి మీకు రోడ్లు వేయడం చేతకాక ఇప్పుడు ఎమ్మెల్యే సంజీవరెడ్డి గారు ఎలాగైనా ప్రభుత్వంతో ఒప్పించి ప్రతి గ్రామానికి ఎలాగైనా రోడ్డు వేస్తామని తెలిసి ఏదో మేము ధర్నా చేస్తేనే రోడ్డు వేశారు అని చెప్పుకోవడానికి తప్ప ఈ ధర్నా దేనికి పనికిరాదని మేము గంటపదంగా చెప్తున్నాము ముందుగా మీ కుమారుడు అయినా రోషన్ రెడ్డి మరియు మీ యొక్క కంపెనీ అయినా జెబీఆర్ ఇన్ఫ్రా కాంస్ట్రాక్షన్ ద్వారా టెండర్ చేసుకున్న రోడ్లు మరియు పూర్తి చేయని రోడ్డులను ముందుగా పూర్తి చేయండ కావున ఇప్పటినుండి అయినా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పైన గాని ఎమ్మెల్యే మరియు ఎంపీ గారి పైన గాని తప్పుడు ప్రచారం చేస్తే తస్మాత్ జాగ్రత్త అని హెచ్చరిస్తున్నాం. ఈ కార్యక్రమంలో రమేష్ చౌహాన్, న్యాయవాది సంగన్న మాజీ ఎంపిటిసి లు పండరి రెడ్డి మాణిక్యం నాగబుషన్ రెడ్డి, శివ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ అశోక్ రెడ్డి, వినయ్ మాజీ సర్పంచ్,అంజి రెడ్డి, సంగమేశ్వర్ పాటిల్,శంకర్ మేస్త్రి,మరియు బంద్రంపల్లి, అనంతసాగర్, సత్యగామ, చందాపూర్,జూకల్, గ్రామాల ప్రజలు, మరియు తదితరులు పాల్గొన్నారు.

# పట్టుబడిన కర్ణాటక దోపిడీ దొంగల ముఠా

## - చితకభాదిన గ్రామస్తులు




పుల్కల్ మేజర్ న్యూస్బీ మండల పరిధిలోని పెద్దారెడ్డిపేట గ్రామంలో గురువారం తెల్లవారు జామున దోపిడీ దొంగల ముఠాను గ్రామ యువకులు పట్టుకున్నారు. పుల్కల్ మండలంలోని పెద్దారెడ్డిపేట, మంతూర్, రాయిపాడ్ గ్రామాల ప్రజలకు గత నెల రోజులుగా కంటి మీద కునుకు లేకుండా చేస్తున్న కర్ణాటక దోపిడీ దొంగల ముఠాను పెద్దారెడ్డిపేట గ్రామస్థులు పట్టుకుని కట్టేసి పోలీసులకు సమాచారం అందించారు పుల్కల్ ఎస్సై క్రాంతి కుమార్ వారిని జోగిపేట సర్కిల్ ఆఫీస్ కు అప్పగించినట్టు తెలిపారు.

# త్రాగునీటి ట్యాంకులను పరిశీలించిన

## తహసిల్దార్ రజని కుమారి



రామయంపేట మేజర్ న్యూస్ : మండలం కోనాపూర్ గ్రామంలో మరియు పెద్ద తండాలో ఎండాకాలంలో నీటి ఎద్దడి నివారణలో భాగంగా స్పెషల్ ఆఫీసర్,మండల తహసిల్దార్ రజనీకుమారి త్రాగు నీటి ట్యాంకులను పరిశీలించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ రజనీ కుమారి మాట్లాడుతూ ఎండాకాలంలో ఎండలు విపరీతంగా కొడుతున్న నేపథ్యంలో ముందు జాగ్రత్త చర్యగా మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీలలో త్రాగునీటి ఏద్దడికి నివారణ చర్యలు తీసుకుంటున్నట్లు ఆమె తెలిపారు. అదే విధంగా గ్రామ పంచాయతీల పరిధిలోని అన్ని గ్రామాలలో త్రాగునీటి ట్యాంకుల వద్ద వృధాగా నీరు పోకుండా నల్లాలను ఏర్పాటు చేసుకోవాలని పేర్కొన్నారు. నీటిని వృధాగా గ్రామాలలో నల్లాలు లేకుండా రోడ్లపైకి,మురుగు కాలువల ద్వారా పారిస్తున్నట్లయితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ ఏఈ కిరణ్, గ్రామ పంచాయతీ సెక్రెటరీ భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# చిరుత దాడిలో లేక దూడ మృతి



రామయంపేట మేజర్ న్యూస్ : చిరుత దాడి చేసి ఒక లీగ దూడను హత మార్చిన సంఘటన రామాయంపేట మండలం లక్ష్మాపూర్ గ్రామం లో బుధవారం రాత్రి చోటుచేసుకుంది. లక్ష్మాపూర్ గ్రామానికి చెందిన దాసరి పెద్ద ఎల్లయ్య పొలం వద్ద ఉన్నటువంటి లేగ దూడను పులి దాడి చేసి హతమార్చడం జరిగింది. ఈ విషయాన్ని ఫారెస్ట్ అధికారులకు రైతు సమాచారం ఇవ్వడం జరిగింది. కానీ అట విశాఖ అధికారులు ఘటనా స్థలానికి రాలేదని రైతు ఆవేదన వ్యక్తం చేశారు.

## ఘనపూర్ లక్ష్మినర్సింహ్మా స్వామి బ్రహ్మోత్సవల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన : దుబ్బాక కాంగ్రెస్ పార్టీ చెరుకు శ్రీనివాస్ రెడ్డి

దుబ్బాకఆర్సీ /తోగుట సూర్య మేజర్ న్యూస్: తోగుట మండల పరిధిలోని ఘనపూర్ గ్రామంలోని శ్రీ లక్ష్మి నర్సింహ్మా స్వామి బ్రహ్మోత్సవలో దుబ్బాక కాంగ్రెస్ పార్టీ నియెజికవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి. పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్బగా ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలందరూ లక్ష్మీ నరసింహ్మా స్వామివారి ఆశీస్సులతో ఆయురా రోగ్యాలతో పడి పంటలతో చల్లగా ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గందారి లతా నరేందర్ రెడ్డి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు అక్కం స్వామి సీనియర్ నాయకులు మైపాల్ రెడ్డి కుంభల శ్రీను తోగుట ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు సాయి మండల ప్రధాన కార్యదర్శి చిక్కుడు ఉప్పలయ్య తుక్కాపూర్ గ్రామ కమిటీ అధ్యక్షుడు బర్రెంకల స్వామి తదితరులు పాల్గొన్నారు.



## ఏ సి బి వలలో చిక్కు కున్న దుబ్బాక రెవెన్యూ-ఇన్స్పెక్టర్ లక్ష్మా రెడ్డి

దుబ్బాక సూర్య మేజర్ న్యూస్: సిద్దిపేట రెవెన్యూ-డివిజన్ లో దుబ్బాక రెవెన్యు తహసీల్దార్ కార్యాలయంలో పని చేస్తున్న రెవెన్యూ ఇన్స్పెక్టర్ లక్ష్మ రెడ్డి. ఏ సి బి వలలో చిక్కుకున్నాడు. సాయంత్రం 6.50 గంటల ప్రాంతంలో దుబ్బాక మండలంలోని దుబ్బాక తహశీల్దార్ కార్యాలయం రెవెన్యూ-ఇన్స్పెక్టర్ లక్ష్మారెడ్డి స/ఓ నిందితుడు మన్యం నర్సింహారెడ్డిని రూ 10 లక్షల లంచం డిమాండ్ చేసి తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డాడు. దుబ్బాక మండల పరిధిలోని అప్పనపల్లి గ్రామంలోని 257 259, 266, 275 287 సైజు నంబర్లలో రాజి రెడ్డి నుండి కుంభం సుజాత పేరు మీద పట్టా భూమిని వారసత్వంగా పొందడం అనే అధికారిక సహాయం కోసం ఫిర్యాదుదారు నుండి 1,00,000/- లక్ష రూపాయలు దుబ్బాక మండల పరిధిలోని అప్పనపల్లి గ్రామంలోని లక్ష్మీ టీ పాయింట్ వద్ద నిందితుడి వద్ద నుండి కల్తీ లంచం మొత్తం లక్ష రూ.1,00,000/- స్వాధీనం చేసుకున్నారు. కళంకిత లంచం మొత్తంతో సంబంధంలోకి వచ్చిన ఏ ఓ యొక్క ఎడమ చేతి వేళ్లు రసాయన పరీక్షలో సానుకూల ఫలితాన్ని ఇచ్చాయని తెలిపారు. నిందితుడు తన విధిని అనుచితంగా నిజాయితీగా నిర్వర్తించి అనుచిత ప్రయోజనం పొందాడు అన్నారు. అందువల్ల నిందితుడు అధికారిని అరెస్టు చేసి ఎస్. పి. ఇ. ఏ. సి. బి. కేసుల కోర్టు నాంపల్లి హైదరాబాద్ ముందు హాజరుపరుస్తున్నారు. కేసు దర్యాప్తులో ఉ ందన్నారు. ఏదైనా ప్రభుత్వ ఉద్యోగి లంచం అడిగిన సందర్భంలో చట్ట ప్రకారం చర్య తీసుకోవడానికి ప్రజలు ఏ. సి. బి. తెలంగాణా హైదరాబాద్ యొక్క టోల్ ఫ్రీ నంబర్-1064 ని సంప్రదించాలని అభ్యర్థించారు. ఫిర్యాదుదారు/బాధితుడి పేరు వివరాలను గోప్యంగా ఉంచుతమన్నారు.



## ఓటర్ జాబితా పై రాజకీయ నాయకుల తో చర్చించిన ఎంపీడీవో

తూప్రాన్ మేజర్ న్యూస్: తూప్రాన్ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో కే శేషాద్రి ఆర్ ఆధ్వర్యంలో జెడ్పిటిసి, ఎంపీటీసీ,ఓటర్ జాబితా పై రాజకీయ పార్టీ నాయకులతో గురువారం ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న లోకల్ ఎన్నికల్లో సంబంధించిన ఓటర్ లిస్ట్ రాజకీయ నాయకులతో ని చర్చించారు, ఓటరు జాబితాలో నమోదైన నూతన ఓటర్ల జాబితాపై చర్చించినట్లు తెలిపారు. నూతనంగా నమోదు చేసుకున్న ఓటర్ల జాబితాలో వారి వివరాలను ఎంపీడీవో కార్యాలయంలో ముంచినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఓటరు జాబితా పై పలు రాజకీయ పార్టీ నాయకులు సంతృప్తిని వ్యక్తం చేశారు. ఓటరు జాబితాలో మండలంలోని అన్ని గ్రామాల వారిగా మార్పులు,చేర్పులు జరిగిన ఓటర్ల వివరాలు కూడా అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని హరీష్ గౌడ్, మరియు సురేష్, కాంగ్రెస్,బిఆర్ఎస్, సతీష్ చారి,బిజెపి,టీడీపీ,తదితర రాజకీయ పార్టీల నుంచి ప్రతినిధులు కార్యాలయంలో నిర్వహించారు.



## సైబర్ నేరాల పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలి : మద్దూర్ ఎస్ఐ షేక్ మహబూబ్



మద్దూర్/మేజర్ న్యూస్ : సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మద్దూర్ ఎస్సై షేక్ మహబూబ్ అన్నారు. గురువారం మద్దూరు మండలంలోని గాగిల్లాపూర్ గ్రామంలో సైబర్ నేరాలపై రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల పాటించాల్సిన నిబంధనలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలో ప్రతి ఒక్కరు సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలని గంజాయి డ్రగ్స్ మత్తు పదార్థాల జోలికి వెళ్లకుండా ఉండాలని గ్రామస్తులకు సూచించారు. గ్రామంలో ఎవరైనా చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలకు పాల్పడినట్లయితే గ్రామాలలో ఎవరైనా అనుమానాస్పదంగా సంచరిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలు సజావుగా ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలపై రాజకీయ పార్టీలతో సమావేశం

**- పోలింగ్ కేంద్రాల పై అవగాహన : ఎంపీడీవో శ్రీనివాస్. ఉప తాసిల్దార్ మర్రి ప్రదీప్**



కొండాపూర్ మేజర్ న్యూస్ :- స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై గురువారం మండల కేంద్రమైన ఎంపీడీవో కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల సమావేశాన్ని ఎంపీడీవో శ్రీనివాస్ ఉప త సిల్దార్ మర్రి ప్రదీప్ లు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించిన పోలింగ్ స్టేషన్లను సిద్ధం చేశామని తెలిపారు. వివిధ రాజకీయ పార్టీలు ఎన్నికల నిర్వహణకు సహకరించాలని కోరారు. రాజకీయ పార్టీల నుండి సలహాలు సూచనలు తీసుకొని ఎక్కడైనా ఇబ్బందులు ఉంటే వాటిని సరి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ వై ప్రభు. ఎం పీ ఓ శ్రీనివాస్. మాజీ ఎంపిటిసి నరసింహారెడ్డి. మాజీ సర్పంచ్ నర్సింలు. బి ఆర్. ఎస్ నాయకులు నగేష్. సిపిఎం నాయకులు రాజు అధికారులు రాజకీయ పార్టీ నాయకులు పాల్గొన్నారు .

## ఉచిత వైద్య శిబిరం అభినందనీయం

**: మున్సిపల్ మాజీ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి**




జిన్నారం మేజర్ న్యూస్:నిరుపేదల ఆరోగ్య పరిరక్షణకు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, బొల్లారం మున్సిపల్ మాజీ కౌన్సిలర్ వి. చంద్రారెడ్డి అన్నారు. బుధవారం స్థానిక గాంధీనగర్'లోని న్యూ బేతెస్థ గ్రేస్ మినిస్ట్రీస్ చర్చి వద్ద మెడికవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరాన్ని మాజీ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పేదల ఆరోగ్యానికి ప్రాధాన్యతనిస్తూ ప్రతి ఏటా ఆసుపత్రి యజమాన్యం ఉచితంగా క్యాంపులు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. వైద్య శిబిరంలో రోగులకు ఆసుపత్రి సిబ్బంది కార్పొరేట్ వైద్య సేవలు అందించారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు కౌన్సిలర్ చంద్రారెడ్డి'తో పాటు ఆసుపత్రి బృందాన్ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ కౌన్సిలర్ పి. చంద్రయ్య, పాస్టర్లు శంకర్, జోబాబు, అబ్రహం, స్థానిక నాయకులు దేవదాస్, నర్సింహా, రాజు, కుమార్, విశ్వ, మోజేష్, రోగులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

## పి పి ఎల్ క్రీడల్లో విజేతలకు 25000 బహుకరణ



కోల్చరంమేజర్ న్యూస్: కోల్చరం మండలం లో పోతంశెట్టిపల్లి ప్రీమియర్ లీగ్ (పిపి ఎల్) సీజన్ 03 విజేతలకు రూ 25000 నగదు అందజేసిన కాంగ్రెస్ నేత నాయిని వెంకట్ గౌడ్ (గజిని) బికొల్చారం మండలం పోతాంశెట్టిపల్లి గ్రామంలో (పి పి ఎల్) సీజన్-03 టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది. ఫైనల్ మ్యాచ్లో విన్నర్ గా గెలుపొందిన విజేతలకు అప్పాజీపల్లి మాజీ సర్పంచ్ కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు నాయిని వెంకట్ గౌడ్ (గజిని) 25000 రూపాయలు నగదు విన్నర్ టీం సభ్యులకు అందజేయడం జరిగిందిఈ సందర్భంగా వెంకట్ గౌడ్ మాట్లాడుతూక్రీడల్లో ఓడిన గెలిచిన క్రీడా నైపుణ్యం అభివృద్ధి చెందుతుంది. క్రీడలు మానసిక ఉల్లాసానికి, దేహదారుఢ్యానికి ఎంతగానో ఉపయోగపడుతాయి, యువత చెడు మార్గాల వైపు వెళ్లకుండా క్రీడలు క్రమశిక్షణకు దోహదపడుతాయని అన్నారు.బి ఈ కార్యక్రమంలోపుల్లబోయిన దుర్గేష్ ముదిరాజ్, రామకృష్ణ, ఉదయ్, విన్నర్ టీం సభ్యులు యూవకులు పాల్గొన్నారు.

### డాక్యుమెంట్లు పోయినవి

సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు మండలం కర్దనూర్ గ్రామానికి చెందిన ఎర్ర సత్య నారాయణ తండ్రి : ఎర్ర రామయ్యకు చెందిన ప్లాట్ పేపర్స్ సర్వే నంబర్ : 237, 239 లోని (డాక్యుమెంట్స్) నెం T49/1267/90 దస్తావేజు నెం : 4904/90 గల దస్తావేజులు పోయినవి. సదరు వ్యక్తి స్థానిక పోలీస్ స్టేషన్ నందు కంప్లయింట్ ఇవ్వడం జరిగింది. ఎవరికైనా దొరికితే ఇవ్వగలరని మనవి. సంప్రదించాల్సిన నంబర్ : 9963631528.

# గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణలో స్టేజ్ -02 అధికారుల పాత్ర కీలకం

## : జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి..గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణలో స్టేజ్ -02 అధికారుల పాత్ర కీలకమని కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.గురువారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో జడ్పిటిసి ఎంపిటిసి, సర్పంచ్ ఎన్నికలకు సంబంధించి.స్టేజ్-02 రిటర్నింగ్ ఆఫీసర్స్ శిక్షణా కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పక్కా ప్రణాళికతో చర్యలు తీసుకుంటున్నామని గ్రామ పంచాయతీ ఎన్నికలలో స్టేజ్ -02 అధికారులు కీలకంగా వ్యవహరించాలని ఈయనే కౌంటింగ్ చేసి





ఫలితాలు ప్రకటించే అధికారిగా ఉంటారన్నారు.. పోలింగ్ ముందు రోజు, పోలింగ్ రోజు కౌంటింగ్ రోజు నిబద్ధతతో పని చేయాలని తెలిపారు.పోలింగ్ కేంద్రాల్లో వసతులను పరిశీలించుకోవాలని,పోలింగ్ కేంద్రాలను పరిశీలించుకుని మౌలిక వసతులు సరిగా ఉన్నాయా లేదా లేకపోతే సంబంధిత ఎంపీడీవో దృష్టికి తీసుకుని వెళ్లి తద్వారా చర్యలు చేపట్టాలన్నారు. రెండో రోజు డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుండి పోలింగ్ కేంద్రాలకు బ్యాలెట్ బాక్స్ లతో విధులు నిర్వహించే వారితో వెళ్లి పోలింగ్ కేంద్రాల్లో ఉండి మరుసటి రోజు ఎన్నికల నిర్వహించుకుని వార్డ్ వైజ్ , కౌంటింగ్, సర్పంచ్ కౌంటింగ్ చేసి ఉపసర్పంచిని ఎన్నిక చేసుకోవాల్సి ఉంటుంది అన్నారు, ఎన్నికల నియమ నిబంధనలను తూచా తప్పకుండా పాటిస్తూ వార్డ్ మెంబర్స్, సర్పంచ్ ఎంపికలో ఎలాంటి పొరపాట్లు తావు లేకుండా పక్కా ప్రణాళికతో వ్యవహరించాల్సిన బాధ్యత ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, ఆర్డీవో రమాదేవి,జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిపిఓ యాదయ్య, విద్యాశాఖ అధికారి రాధా కిషన్, సైన్స్ అధికారి రాజిరెడ్డి,సంబంధిత స్టేజ్-02అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో బాధపడుతూ మహిళా కానిస్టేబుల్ మృతి

**- సంతాపం వ్యక్తం చేసిన సిపి.అనురాధ - యువ మహిళా కానిస్టేబుల్ ను కోల్పోవడం బాధాకరం - కుటుంబ సభ్యులకు ఓదార్పు బెనిఫిట్స్ త్వరగా అందజేస్తాం - నివాళులు అర్పించిన పలువురు పోలీస్ అధికారులు - ప్రభుత్వం తరపున ముప్పై వేలు అందజేత**





సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : స్వప్న అనే మహిళ కానిస్టేబుల్ వయస్సు 30 సంవత్సరాలు, 2014 బ్యాచ్ , జిల్లా పరిధిలోని చేర్యాల పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తూ గత కొన్ని రోజుల నుండి అనారోగ్యంతో (బ్లడ్ క్యాన్సర్) హైదరాబాద్ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ బుధవారం రోజున సాయంత్రం సమయమున మరణించినట్లు పోలీసులు తెలిపారు.మృతురాలికి భర్త ఇద్దరు కొడుకులు సంతానం ఉన్నారు. విషయం తెలిసిన వెంటనే పోలీస్ కమిషనర్ అనురాధ కుటుంబ సభ్యులతో ఫోన్లో మాట్లాడి పరామర్శించారు. మహిళ కానిస్టేబుల్ చిన్న వయస్సులో అకాల మరణానికి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసి కుటుంబ సభ్యులను ఓదార్చారు. డిపార్ట్మెంట్ తరఫున రావలసిన అన్ని బెనిఫిట్స్ త్వరలోనే కుటుంబ సభ్యులకు అందజేస్తామని ఆమె తెలిపారు. చేర్యాల సిఐ శ్రీను, ఎస్ఐ నిరేష్ , చేర్యాల పోలీస్ స్టేషన్ సిబ్బంది, మరియు పోలీస్ అధికారులు సిబ్బంది స్వస్థలమైన బచ్చన్నపేట మండలం లింగంపల్లి గ్రామానికి వెళ్లి మృతదేహంపై పుష్పగుచ్చాలు ఉంచి నివాళులర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చారు, అంత్యక్రియల కోసం ప్రభుత్వం తరఫున 30 వేల రూపాయలు వారి కుటుంబ సభ్యులకు అందజేసి అంత్యక్రియలలో పాల్గొన్నారు.

# జేఈఈ మెయిన్స్ ఫలితాలలో సత్తా చాటిన ఇష్ట జూనియర్ కళాశాల విద్యార్థులు



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి....ఐఐటీ, ఎన్ఐటీ, ట్రిపుల్ఐటీలలో ప్రవేశాలకోసం నేషనల్ టెస్టింగ్ ఏజన్సీ(ఎన్టీఏ) ఆధ్వర్యంలో నిర్వహించిన జేఈఈ మెయిన్స్ ఫలితాలను సంగారెడ్డి పట్నంలోని ఇష్ట జూనియర్ కళాశాల విద్యార్థులు సత్తా చాటారు. ఈ ఫలితాల్లో ఇష్ట విద్యాసంస్థలో చదివే పలువురు విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించారు.ఈ ఫలితాల్లో విద్యార్థి పి. కార్తీక్ 99.17% సాధించి ప్రతిభను కనబర్చాడు. అందుకు గాను ఇష్ట విద్యాసంస్థల యాజమాన్యం వినోద్ కుమార్ అధ్యాపక బృందం ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. విద్యార్థి తల్లి దండ్రులను సత్కరించారు. ఈ సందర్భంగా ఇష్ట విద్యాసంస్థల డైరెక్టర్ వినోద్ కుమార్ మాట్లాడుతూ అనుభవం కలిగిన అధ్యాపక బృందం క్రమశిక్షణతో విద్యార్థులకు చదువుల్లో నైపుణ్యం అందించడంలో ఇష్ట కళాశాల ముందుంది అన్నారు. విద్యార్థులు ఇష్టంతో చదివితే ఎంతటి విజయమైన సాధించవచ్చునని అన్నారు. ప్రణాళిక బద్ధంగా విద్య ను బోధించడం మా కళాశాల ప్రత్యేకత అని తెలియజేశారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు, అధ్యాపక బృందానికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, డాక్టర్ రవి కిరణ్ రెడ్డి , వైస్ ప్రిన్సిపాల్ . షేక్ ఇబ్రహీం, అకాడమిక్ ప్రిన్సిపాల్. ప్రభాకర్, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా ప్రారంభమైన కోటి లింగేశ్వర మఠం వార్షికోత్సవ వేడుకలు

సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సదాశివపేట మండలం తంగడపల్లి శ్రీ కోటి బిల్వ లింగేశ్వర మఠం, శ్రీ గురు గంగాధర మహాస్వామి ఆశ్రమం గంగమయ్య గుట్ట 29వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని మొదటి రోజు షట్స్థల బ్రహ్మ 108 శివయోగి శివచార్య మహాస్వామి వారి కరకమలములచే ప్రథమముగా గోపూజ, ధజారోహణము, యాగశాల ప్రవేశము, అఖండ దీపారాధన, ఆవాహికమంటపారాధన, అగ్ని ప్రతిష్ట నిర్వహించారు. పూజ గురువర్యులు లోక కళ్యాణం కోసం, భక్తులందరూ కూడా సస్యశ్యామలమైనటువంటి పంటలతో, ప్రజలంతా ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆలయ ప్రాంగణంలో ఏడు రోజులపాటు చండీ హవనం నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. సాయంకాలం దేవి భాగవత పురాణము తదితర ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు జంగం మహేష్ స్వామి, మడివాలయ స్వామి,విజయ స్వామి, ఓంకార్ స్వామి, బన్నయ్య స్వామి, దంపతులు భక్తులు పాల్గొన్నారు.



# ఖాత మహాదేవుని బ్రహ్మోత్సవాల

## వాల్ పోస్టర్ ఆవిష్కరించిన మాజీ మంత్రి



మేజర్ న్యూస్,నంగునూరు: మహాశివరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని నంగునూరు మండలం ఖాతా మహాదేవ స్వామి బ్రహ్మోత్సవాల పోస్టర్ ను మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు గురువారం ఆవిష్కరించారు. ప్రత్యేక శివరాత్రి రోజున జరిగే ఉత్సవాలకు ప్రత్యేక ఆహ్వానితులుగా రావాలని ఆలయ కమిటీ చైర్మన్ కాచం సూర్యప్రకాష్ ఆధ్వర్యంలో ఆలయ కమిటీ సభ్యులు ఆయన ఇంటికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రం ఇచ్చి ఆహ్వానించారు. ఉత్సవాలకు సంబంధించి వాల్ పోస్టర్ నబీ ఆయన చేతుల మీదుగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వ హాయంలోనే దేవాలయాలు ఎంతో అభివృద్ధి చెందాయని తెలిపారు. తెలంగాణ ఉద్యమ నేత మాజీ సీఎం కేసీఆర్ ప్రత్యేక కృషి మేరకు గ్రామంలోని విశాలవంతమైన బండపై వెలసిన మహాదేవుని ఆలయ అభివృద్ధికి ఎంతో కృషి చేశారని తెలిపారు. ఖాత గ్రామంలోని ఆలయ పున నిర్మాణం తర్వాత ప్రతి ప్రతి ఏడాది ఉత్సవాల్లో పాల్గొంటున్న హరీష్ రావు ఈసారి కూడా తప్పకుండా హాజరైతారని ఆలయ కమిటీ సభ్యులకు హామీ ఇచ్చారు. మంత్రిని కలిసిన వారిలో మాజీ సర్పంచ్ లు దశమంత రెడ్డి, ఏపీ రాములు, నాయకులు భగవాన్ రెడ్డి, రాజయ్య, పరమేశ్వర్, గణేష్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీటీసీ,జడ్పిటిసి పోలింగ్ స్టేషన్

## సమీక్ష సమావేశం : ఎంపీడీవో రాంప్రసాద్



కుకునూరుపల్లి,మేజర్ న్యూస్: కుకునూరుపల్లి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో వివిధ పార్టీ నాయకులతో ఎంపీటీసీ జెడ్పిటిసి,పోలింగ్ స్టేషన్ గురించి సమీక్ష సమావేశం గురువారం నిర్వహించిన ఎంపీడీవో రాంప్రసాద్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మండల పరిధిలోని 27 పోలింగ్ స్టేషన్లను నిర్వహిస్తున్నామని వివిధ రాజకీయ పార్టీ నాయకులకు వివరించారు ఈ జాబితా పై ఏమన్నా అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని సూచించారు. ఈ జాబితా పై ఎలాంటి అభ్యంతరాలు లేవని నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి కొండపాక ప్యాక్స్ వైస్ చైర్మన్ పి అమరేందర్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు విరుపాక శ్రీనివాస్,సెక్రటరీ స్వప్న రెడ్డి,తదితర నాయకులు పాల్గొన్నారు.

# రేబర్తిలో వి,హెచ్,ఎస్,ఎన్, సి

## సమావేశం నిర్వహణ



మద్దూరు/మేజర్ న్యూస్ : మద్దూరు మండలంలోని రేబర్తి గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి మాధవ్ జాదవ్ ఆధ్వర్యంలో గ్రామ ఆరోగ్య పారిశుద్ధ్య పౌష్టికాహార కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హెల్త్ సబ్ సెంటర్ వైద్యాధికారి డాక్టర్ స్టువర్ట్ పంచాయతీ కార్యదర్శి మాధవ్ యాదవ్ మాట్లాడుతూ గ్రామంలో గర్భిణీలకు బాలింతలకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించినట్లు తెలిపారు. పిల్లలు వయసుకు తగ్గ బరువు పెంచుటకు ప్రతి తల్లిదండ్రులు చొరవ చూపాలన్నారు. గ్రామంలో పరిసరాల పరిశుభ్రతను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఈ సమావేశంలో ఏఎన్ఎం మల్లోత్రి, ఆశా కార్యకర్తలు యశోద కవిత కనకలక్ష్మి గ్రామ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాన్ని బయటకు తీసేందుకే క్రీడా పోటీలు

**-తోర్నాలలో అట్టహాసంగా ప్రారంభమైన రాష్ట్రస్థాయి పాలిటెక్నిక్ క్రీడలు -నేటి నుంచి మూడు రోజులపాటు నిర్వహణ -హాజరైన వ్యవసాయ విశ్వవిద్యాలయం అధికారులు**




సిద్దిపేట రూరల్,మేజర్ న్యూస్:విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాన్ని బయటకు తీసేందుకే క్రీడా పోటీలను నిర్వహిస్తున్నట్లు వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలల డైరెక్టర్ డా. సిహెచ్ వేణుగోపాల్ రెడ్డి, మధ్య మండల వ్యవసాయ ఉప సంచాలకులు డా. ఉమారెడ్డి లు అన్నారు. గురువారం సిద్దిపేట రూరల్ మండలం పరిధిలోని తొర్నాల వ్యవసాయ పాలిటెక్నిక్ కాలేజ్ లో రాష్ట్రస్థాయి క్రీడా పోటీలను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలలో గెలుపు, ఓటములు సహజమన్నారూ. క్రీడాకారులకు అభినందనలు తెలిపారు. క్రీడలు విద్యార్థుల్లో మానసిక ఆరోగ్యానికి ఏంతో దోహదం చేస్తాయని, పోటితత్వాన్ని పెంపొందిస్తాయని, విద్యార్థి దశ నుంచే క్రీడల్లో నైపుణ్యంపై దృష్టి సాదించాలని అన్నారు. ఆటల ద్వారా జీవితంలో ఏదైనా సమస్య వస్తే దానిని పరిష్కరించుకునేటువంటి సత్తా మీ లోపల ఉండాలని కోరారు. మూడు రోజులపాటు ఈ పోటీలను నిర్వహించనుండగా, వివిధ జిల్లాలకు చెందిన 211 మంది విద్యార్థులు హాజరయ్యారు. వాలీబాల్, టేబుల్ టెన్నిస్, క్యారమ్స్, త్రో బాల్, టెన్నికాయిట్, రన్నింగ్, జావలిన్ త్రో లో వారు పోటీపడనున్నారు. యూనివర్సిటీ క్రీడా పోటీల పరిశీలకులు సురేష్, జిల్లా వ్యవసాయ అధికారిని టి. రాధిక, తోర్నాల వ్యవసాయ కళాశాల ప్రిన్సిపల్ డా. ఎస్. శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.



# బిక్కు బిక్కు మంటూ ప్రయాణిస్తున్న వాహన దారులు



మిరుదొడ్డి,మేజర్ న్యూస్ : ప్రభుత్వాలు మారినా రోడ్ల దుస్థితి మారక పోవడం వల్ల వాహన దారులు బిక్కు బిక్కు మంటూ ప్రయాణించవలసిన దుస్థితి దాపురించిందని వాహన దారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.వివరాలలోకి వెళితే మండల కేంద్రం నుండి అందె గ్రామానికి వెళ్లే రోడ్డు అధ్వాన్నంగా మారింది.కంకర తేలడం , గుంతలు గుంతలుగా ఉండడం వల్ల అరచేతిలో ప్రాణం పెట్టుకొని వెళ్లవలసివస్తుందంటూ విమర్శలు వెలువడుతున్నాయి.నాయకులు గొప్పలు చెప్పుకోవడానికే సరిపోతున్నారంటూ ఆరోపణలు ఉన్నాయి.రాత్రి పూట రోడ్డు పై వెళ్లడానికి జంకు తున్నారు. ఏ క్షణాన ఏం ముప్పు వస్తుందో అంటూ ఆందోళన చెందుతున్నారు..ఇప్పటికైనా సంబంధిత అధికారులు, నాయకులు స్పందించి రోడ్డు మరమ్మతులు చేయించాలని కోరుతున్నారు.

# క్యూ అండ్ ఐ అవార్డు అందుకున్న జాయ్ ఇంటర్నేషనల్ స్కూల్ అకాడమిక్ డైరెక్టర్ స్మిత భోగరాజు

జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపల్ పరిధిలోని జాయ్ ఇంటర్నేషనల్ స్కూల్ అకాడమిక్ డైరెక్టర్ స్మిత భోగరాజు నాయకత్వ సేవలను ప్రశంసిస్తూ క్యూ అండ్ ఐ టుడే నిర్వాహకులు అవార్డును బహూకరించారు. బుధవారం నగరంలో జరిగిన ఓ కార్యక్రమంలో నిర్వాహకుల చేతుల మీదుగా స్మిత భోగరాజు అవార్డును అందుకున్నారు.విద్యారంగంలో చేస్తున్న కృషిని గుర్తించి అవార్డును స్వీకరించడం సంతోషాన్ని కలిగించిందన్నారు. అవార్డుకు ఎంపిక చేసిన నిర్వాహకులకు ఆమె ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అవార్డుతో మరింత బాధ్యత పెరిగిందని రానున్న రోజుల్లో మరింత నాణ్యమైన, అత్యధిక విద్య విద్యార్థులకు అందించేందుకు కృషి చేస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో అవార్డు గ్రహీతలు నిర్వాహకులు పాల్గొన్నారు.




# “అప్పుల వేధింపుల వల్లే నా భర్త ఆత్మహత్య



మెదక్ మేజర్ న్యూస్: మెదక్ ప్రతినిధి : మెదక్ పట్టణ ప్రముఖ కిరాణ వ్యాపారి సాయి దీప్ రమేష్ ఆత్మహత్య కు అప్పుల వేధింపులే కారణం అంటూ భార్య గాయత్రి పట్టణ పోలీసు స్టేషన్ లో గురువారం ఫిర్యాదు చేసింది. మెదక్ పట్టణంలోని ప్రముఖ సూపర్ మార్కెట్ యజమాని మల్లికార్జున రమేష్ ఈ నెల 11న ఇంటి వద్ద పై గల పెంట్ హౌస్ లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన తెలిసిందే. రమేష్ ఆత్మహత్య కు అప్పులు ఇచ్చిన వారి వేధింపులే ప్రధాన కారణమంటూ భార్య ఫిర్యాదు చేయడం చర్చనీయాంశంగా మారింది. తన భర్త రమేష్ ఈ నెల 11న ఉదయం 7: 30 గంటలకు ఇంట్లో నుంచి బయలుదేరి షాప్ కు వెళ్ళాడని, అక్కడ అప్పులు ఇచ్చిన వాళ్ళు వచ్చి ఇచ్చిన అప్పు తిరిగి ఇవ్వమని బెదిరించారని తెలిపారు. అప్పు ఇస్తావా%ౌ% చస్తావా%ౌ% నీ అంతు చూస్తామని బెదిరించారని తెలిపారు. అందుకు మనస్థాపం చెందిన తన భర్త ఉరివేసుకొని మృతి చెందినట్లు తెలిపారు.షాప్ నిర్మాణం కోసం దాదాపు 30 మంది నుంచి రూ. 30 కోట్ల వరకు అప్పు తీసుకున్నట్లు చెప్పారు. అప్పుల కోసం వేధించిన వారు షాప్ కు వచ్చిన వారి వివరాలు సీసీ కెమెరాల్లో రికార్డు అయ్యాయని, విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో కోరినట్టు గాయత్రి తెలిపారు. సాయి దీప్ రమేష్ అప్పుల భారంతో ఆత్మహత్య చేసుకున్నట్టు ఇప్పటి వరకు ప్రచారం జరిగింది కానీ భార్య ఫిర్యాదులో అప్పుల వాళ్ళ బెదిరింపుల వల్లే ఆత్మహత్య చేసుకున్నట్టు వెలుగులోకి వచ్చింది. రమేష్ ను బెదిరించింది ఎవరు, ఎంత మంది అప్పులు ఇచ్చిన వాళ్ళు ఉన్నారు అనేది విచారణలో తేలే అవకాశం ఉంది.

# శాంతియుత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించాలి



గజ్వేల్ మేజర్ న్యూస్ : గజ్వేల్ నియోజకవర్గం లోని వర్గల్ మండల కేంద్రాన్ని సందర్శించిన ఎస్ఐ కరుణాకర్ రెడ్డి రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ప్రజలందరూ కలిసిమెలిసి ఉండాలని ఎన్నికలు వస్తుంటాయి పోతుంటాయి వాటిని అడ్డం పెట్టుకొని గొడవలకు దిగవద్దని శాంతియుత వాతావరణంలో ఎన్నికల నిర్వహించడానికి గ్రామస్తులు సహకరించాలని సూచించారు. ప్రజల రక్షణ మరియు సెన్సాఫ్ సెక్యూరిటీ గురించి సీసీ కెమెరాలు చాలా ముఖ్యం సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి. గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల జోలికి వెళ్ళవద్దు ఆన్లైన్ మోసాల బారిన ఎవరు కూడా పడవద్దని తెలిపారు. ఎవరైనా సైబర్ నేరాల బారిన పడితే వెంటనే 1930 సైబర్ సెల్ జాతీయ ఫ్లైన్ నెంబర్ కు ఫోన్ చేసి ఫిర్యాదు నమోదు చేయాలని సూచించారు. గ్రామంలో ఎవరు కూడా బెల్ట్ షాప్ నడపవద్దని సూచించారు. గ్రామంలో ఎవరైనా చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలు నిర్వహించినట్లయితే మరియు ఎవరన్నా అనుమానాస్పదంగా కనిపించిన వెంటనే డయల్ 100 కు కాల్ చేయాలని వర్గల్ ఎస్సై అన్నారు.

# సర్వేయర్ పై దాడి

పాపన్నపేట మేజర్ న్యూస్ : భూమిని సర్వే చేసి తిరిగి వస్తున్న సర్వేయర్ పై ఇద్దరు వ్యక్తులు దాడి చేసిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది.ఎస్సై శ్రీనివాస్ గౌడ్ కథనం ప్రకారం...మండలంలో సర్వేయర్ గా విధులు నిర్వహిస్తున్న హహోబిలం శ్రీనివాస్ ఇదే మండలం యూసుఫ్ పేట గ్రామానికి చెందిన తీగల మల్లేశం అనే వ్యక్తి భూమిని సర్వే చేయడానికి బుధవారం యూసుఫ్ పేట గ్రామానికి వెళ్ళాడు.సర్వేచేసి తిరిగి వస్తుండగా గ్రామ బస్టాండ్ సమీపంలో అదే గ్రామానికి చెందిన ఎరుపుల శ్రీనివాస్, ఎరుపుల గంగయ్య అనే ఇద్దరు వ్యక్తులు సర్వేయర్ బైక్ ను ఆపి భూతూ మాటలు తిట్టి చేతులతో, హెల్మెట్ తో ముఖంపై కొట్టారు.సర్వేయర్ శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు దాడి చేసిన ఇద్దరు వ్యక్తులపై గురువారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

# సేవాలాల్ మహరాజ్ జయంతి కరపత్రం ఆవిష్కరణ

రామాయంపేట మేజర్ న్యూస్ : రామాయంపేట మండలం కాట్రియాల



తండా సేవాలాల్ మహారాజ్ దేవాలయం వద్ద గురువారం సేవలాల్ మహారాజ్ జయంతి కరపత్రం ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ...ఈనెల 17వ తేదీన సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి సందర్భంగా గిరిజన సంఘాల ఆధ్వర్యంలో మెదక్ జిల్లా కేంద్రంలో జయంతి ఉత్సవాలు నిర్వహిస్తున్నామని వారు తెలిపారు. మెదక్ జిల్లా వ్యాప్తంగా వివిధ గ్రామాల నుండి పెద్ద ఎత్తున గిరిజన సోదరులు ఈ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# ఆర్యవైశ్య మహాసభ మెదక్ జిల్లా అధ్యక్షులు గా పల్లెర్ల రవీందర్ గుప్త



తూప్రాన్, మేజర్ న్యూస్ : ఆర్యవైశ్య మహాసభ మెదక్ జిల్లా అధ్యక్షులు గా తూప్రాన్ మున్సిపల్ 6వ వార్డు తాజా మాజీ కౌన్సిలర్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు, లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ చైర్మన్ లయన్ పల్లెర్ల రవీందర్ గుప్త ను నియమిస్తూ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు బుధవారం రాష్ట్ర అధ్యక్షులు అమ-రవాది లక్ష్మీనారాయణ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నెల 9వ తేదీన పల్లెర్ల రవీందర్ గుప్త తన నామినేషన్ దాఖలు చేయగా పోటీలో ఉండడానికి ఎవరు కూడా ముందుకు రాక పోవడంతో సింగిల్ నామినేషన్ పత్రాలను పరిశీలించి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ, ఆర్గనైజింగ్ కార్యదర్శి రేణికుంట్ల గణేష్ గుప్త, కోశాధికారి కొండ్లె మల్లిఖార్జున్ లు మాట్లాడుతూ తూప్రాన్ ఆర్యవైశ్య ముద్దు బిడ్డ లయన్ పల్లెర్ల రవీందర్ గుప్త సమాజ అభివృద్ధికి, ఆర్యవైశ్యల అభ్యున్నతికి శక్తివంచన లేకుండా ఎనలేని కృషి చేసి ఆర్యవైశ్య మహాసభ ఖ్యాతిని పెంచాలని సూచిస్తూ వాసవిమాత దీవెనలతో లయన్ పల్లెర్ల రవీందర్ గుప్త ఆయురురాగ్యోలతో, అష్ట ఐశ్వర్యాలు కాలుగాలని కోరారు. అనంతరం ఈ సందర్భంగా మెదక్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు లయన్ పల్లెర్ల రవీందర్ గుప్త మాట్లాడుతూ ఈ మెదక్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షు ఎన్నికల రిటర్నింగ్ అధికారి గా కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాస్ గుప్త, గౌరిష్ గుప్త గారికి, అలాగే తన ఎన్నికకు అన్ని విధాల సహాయ సహకారాలు అందించిన మెదక్ మున్సిపల్ తాజా మాజీ చైర్మన్ చంద్రపాల్ గుప్త, మార్గదర్శకులు శివనంది నారాయణ సార్, మాజీ అధ్యక్షులు శ్రీనివాస్ గుప్త, మెదక్ జిల్లా రా రైస్ మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షులు వట్యూరి వీరేశం గుప్త, మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు చెగుంట రాజు గుప్త, కాళ్ళాకల్ మాధంశెట్టి వెంకటేష్ గుప్త, బుక్క అశోక్ గుప్త, పల్లేర్ల బాలేశ్ గుప్త, కోవూరి శ్రీనివాస్ గుప్త లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తన పై నమ్మకం ఉంచి మెదక్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు గా నియమించి నందుకు పదవికి న్యాయం చేసి సద్వినియోగం చేసుకోని అందరి నమ్మకాన్ని వమ్ము చేయకుండా తనదైన శైలిలో సామాన్యులకు సైతం తన సేవా కార్యక్రమాలు అందేలా కృషి చేసి ఆర్యవైశ్య మహాసభ ఖ్యాతిని ఆర్జించిపెట్టి ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చి ఉన్నత స్థానం లో నిలుపెందుకు అందరి సహకారం తో తనకున్న అనుభవాన్ని క్రోడీకరించి కృషి చేస్తానని చెప్పారు. తన సహచర ఆర్యవైశ్యుల అభ్యున్నతికి పాటుపడుతూ ఎక్కడైతే తన అవసరం సహకారం ఉందో గుర్తించి అక్కడ ఖచ్చితంగా ముందుండి వాసవిమాత చల్లని దీవెనలతో సేవ చేస్తానని తెలిపారు.

# మూడ నమ్మకాలపై పోలీస్ కళ బృందం వారిచే కనువిప్పు కార్యక్రమం నిర్వహించిన

## : దుబ్బాక సి ఐ శ్రీనివాస్ - అక్బర్ పేట భూంపల్లి ఎస్ ఐ హరీష్ గౌడ్ అధ్వర్యంలో నిర్వహణ

**- మూడ నమ్మకాలు నమ్మవద్దు.. బాయాందోళనకు గురి కావద్దు... - త్రాగే నీరు పరి శు భ్రంగా ఉండేటట్లు చూసుకోవాలి.. - మోటార్ సైకిల్ వాహన దారులు రోడ్డు నిబంధనలు పాటించాలి.. - ట్రాఫిక్ నిబంధనలు పాటించి తప్పకుండా హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలి.... - తల్లిదండ్రులు వారి పిల్లలు ఎంచేస్తున్నరో గమనించాలి..**
**- పిల్లలను గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల జోలికి పోకుండా తల్లిదండ్రులు చూడాలి..**
**- సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి.. - గుర్తు తెలియని వారు ఫోన్ చేస్తే లేపవద్దు. వారు పంపించే లింకులు ఓపెన్ చేయకూడదు... - బ్యాంక్ డీటెయిల్స్ ఆధార్ కార్డు పాన్ కార్డు వివరాలు ఎవరికి చెప్పవద్దు... - గ్రామాలలో ఎవరైనా గంజాయి డ్రగ్స్ కలిగి ఉన్నా ఇతరులకు అమ్ముతున్నట్లు సమాచారం ఉంటే తెలపాలి**



దుబ్బాక/అక్బర్ పేట భుంపల్లి సూర్య మేజర్ న్యూస్: పోలీస్ కమిషనర్ మేడమ్ ఆదేశానుసారం బుదవారం రాత్రి 7:30 గంటల నుండి 10:00 గంటల వరకు పోలీస్ కళాబృందం కనువిప్పు కార్యక్రమం భూంపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని మోతె గ్రామంలో నిర్వహించడం జరిగించారు. కనువిప్పు అనే కార్యక్రమం ద్వారా మూఢనమ్మకాల గురించి సామాజిక రుగ్మతల గురించి సోషల్ మీడియా దాని ప్రభావం గురించి మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి సైబర్ నేరాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. దుబ్బాక సీఐ శ్రీనివాస్ భూంపల్లి ఎస్ఐ హరీష్ ఈ సందర్భంగా మాట్లాడుతూ మూఢనమ్మకాలు నమ్మవద్దని ఎవరో దీంతో ప్రజలు ఎలాంటి భయాందోళనలకు గురికావలసిన అవసరం లేదని గ్రామంలో ఆరోగ్యం బాగోలేక అనారోగ్యంతో చనిపోయారే తప్ప మంత్రాలు తంత్రాలు మూఢనమ్మకాలు నమ్మి ఒకరినొకరు మోసం చేసుకోవద్దని సూచించారు. ఎవరికైనా గ్రామంలో ఆరోగ్యం నలతగా ఉంటే వెంటనే ఆసుపత్రికి వెళ్లి చూపించుకోవాలని డాక్టర్ యొక్క సలహాల మేరకు మందులు వాడుకోవాలని సూచించారు. తీసుకునే ఆహారం త్రాగే నీరు పరిశుభ్రంగా ఉండేటట్లు చూసుకోవాలని తెలిపారు. మోటార్ సైకిల్ వాహనదారులు రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి తప్పకుండా హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని సూచించారు. గ్రామంలో ఉన్న యువకులు ఏం చేస్తున్నారో తల్లిదండ్రులు వారిపై ఒక కన్నేసి ఉంచాలని గంజాయి ఇతర మత్తు పదార్థాల జోలికి వెళ్లకుండా చూసుకోవలసిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందని సూచించారు. గ్రామంలో ఏ సమస్య అయిన అందరిని కలుపుకొని మాట్లాడి సమస్యను పరిష్కరించే విధంగా కృషి చేస్తామని తెలిపారు. క్షణికావేశంలో చేసే పొరపాట్లు మనిషి జీవితాన్ని మొత్తాన్ని మార్చేస్తాయని ఏదైనా సమస్య ఉంటే గ్రామ పెద్దలతో మాట్లాడుకుని పరిష్కరించుకోవాలని పరిష్కారం కాని సమయంలో పోలీస్ స్టేషన్ కు రావాలని పోలీస్ స్టేషన్లో ఇరు వర్గాలను పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. మనిషి కక్షలు కారుణ్యాలతో ఏ పని చేయవద్దని ప్రశాంతంగా ఉన్నప్పుడు ఆలోచించి నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. సామాజిక రుగ్మతల గురించి సమాజంలో జరుగుతున్న మంచి చెడుల గురించి బాలికల మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనల గురించి ఈ మధ్యకాలంలో జరుగుతున్న సైబర్ నేరాల గురించి తదితర అంశాల గురించి అవగాహన కల్పించారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు, గుర్తు తెలియని వారు ఫోన్ చేస్తే లేపవద్దని వారు పంపించే లింకులు ఓపెన్ చేయవద్దని సూచించారు. మన బ్యాంకు డీటెయిల్ ఆధార్ కార్డు పాన్ కార్డు వివరాలు ఎవరికీ తెలుపవద్దని సూచించారు. మూఢనమ్మకాలవలిగే కలిగే అనర్థాల గురించి కళ్లకు కట్టినట్లు ప్రత్యక్షంగా చేసి చూపించిన కళాబృందం సభ్యులు. మూఢనమ్మకాలు రోడ్డు ప్రమాదాలు సామాజిక రుగ్మతల గురించి తదితర అంశాల గురించి ఎల్ఈడి స్క్రీన్ ద్వారా అవగాహన కల్పించడం జరిగింది. గ్రామంలో పోలీస్ స్టేషన్ పరిధిలో గ్రామాలలో ఎవరైనా గంజాయి అక్రమంగా కలిగి ఉన్నా ఇతరులకు అమ్ముతున్నట్లు సమాచారం ఉంటే వెంటనే డయల్ 100కు లేదా సిద్దిపేట పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8712667100 సమాచారం అందించాలని సమాచారం అందించిన వారి పేర్లు గోప్యం ఉంచుతామని నగదు పారితోషికం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. మంత్రాలు తంత్రాలు మూఢనమ్మకాలు రోడ్డు ప్రమాదాలు గంజాయి ఇతర మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలు మంత్రాలు తంత్రాలు మూఢనమ్మకాలు సామాజిక రుక్మతల గురించి సిద్దిపేట పోలీస్ కళాబృందం సభ్యులు బాలు రాజు తిరుమల తెలంగాణ సాంస్కృతిక సారథి బృందం సభ్యులు రవి రవీందర్ ఎల్లయ్య, తిరుమలయ్య, బాబాయి క్రాంతి కుమార్ నాటకం పాటల రూపంలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు ప్రజాప్రతినిధులు యువతి యువకులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రొసిడింగ్ ఆఫీసర్లకు శిక్షణ కార్యక్రమం



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : రెండవ ఆర్డినరీ గ్రామపంచాయతీ ఎన్నికల శిక్షణ కార్యక్రమం సదాశివపేట మండలంలోని మద్దికుంట గ్రామం శివారులో ఓ ఫంక్షన్ హాల్ లో ఎంపీడీవో లక్ష్మి అధ్యక్షతన శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా శిక్షణ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎంపీడీవో లక్ష్మి మాట్లాడుతూ ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించాలని, ఎలాంటి పొరపాట్లు లేకుండా విధులు నిర్వహించి, విధులలో అల సత్వం ప్రదర్శించకుండా, సమయ స్ఫూర్తితో వ్యవహరించి, ఎన్నికలు విజయవంతంగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ సంతోష్ కుమార్, ఎంఈఓ శంకర్, ఎమ్ఎన్ ఓ సుధాకర్, మాస్టర్ ట్రైనర్ శ్రీకాంత్ జోషి, కిష్టయ్య, సాయిబాబా, సదాశివపేట మండలంలోని గ్రామపంచాయతీల కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కోర్టు కేసులు ఉన్నా నా లా కన్వర్షన్

## - నోటీసులు ఇచ్చిన ఆగని అక్రమ నిర్మాణాలు - బాధిత రైతు విట్టల్ రెడ్డి



NOTICE

To
1. District Collector, Sangareddy district, Sangareddy.
2. Joint collector, Sangareddy district, Sangareddy.
3. District Panchayath officer, Sangareddy district, Sangareddy.
4. DTCP, Officer, Sangareddy district, Sangareddy.
5. Revenue divisional officer, Sangareddy.
6. Tahasildar, Kondapur Mandal, Sangareddy District.
7. MPDO, Kondapur Mandal, Sangareddy District.
8. Panchayath Secretary, Munidevunipally village, Kondapur mandal, Sangareddy dist.

Sub:- Regarding the Civil dispute Vide WP No. 2074/2025 before Hon'ble High court in respect of Sy.No. 101, 102, 104, 105,106, 122, 123 and 125 situated at Munidevunipally village, Kondapur Mandal, Sangareddy district. - Not to entertain any ...

కొండాపూర్ మేజర్ న్యూస్ : మండల పరిధిలోని మునిదేవుని పల్లి రెవెన్యూ శివారులోని లైఫ్ స్టైల్ ప్రాజెక్ట్ ప్రతినిధులు మసూద్ హసన్ శృతి సింగ్ సంబంధించిన గతంలో ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా అక్రమంగా చేసిన చేసిన ఎడి సర్వేను గౌరవ హైకోర్టు రిట్ పిటిషన్ 28591/2023 తేదీ11-11-204 పట్టాదారులు ఆర్డీవోకు అప్పిలు పెట్టుకొని రీ సర్వే చేయమని గౌరవ హైకోర్టు సూచనలు ఇవ్వగా తిరిగి సర్వే నిర్వహించినారు. కొండాపూర్ మండల తాసిల్దార్ 95 నుండి108 మరియు122,123,125 ఉన్న పట్టాదారులకు ఇటువంటి నోటీసులు ఇవ్వకుండా ఇరిగేషన్ అధికారులు దగ్గర NOC తీసుకోకుండా ఏకపక్షంగా 14-12-2023 నాడు లైఫ్ స్టైల్ ప్రాజెక్ట్ వారికి ప్రొసీడింగ్ నెంబర్2300737317 నాలా ఆర్డర్ ఇవ్వడం జరిగింది ఈ సర్వే నంబర్లు ఉన్న పట్టాదారులైన పోసానిపల్లి కావ్య S/0. విట్టల్ రెడ్డి గ్రామం మునిదేవుని పల్లి లో 95 నుండి 108 మరియు122,123,125 నాలా ఆర్డర్ పైన గౌరవ హైకోర్టు కు 27/1/2025 వెళ్లడం జరిగింది . రిట్ పిటిషన్ 2074/ 2025 నాడు 101,102,103,104,105,106,122,123,125. ఈ సర్వే నంబర్లు ఉన్న పట్టాదారులకు అందరికీ సెక్షన్ (8 ) ప్రకారము అప్పిల్ పెట్టిన తర్వాత (8) వారాలలో సమస్య పరిష్కరించాలని కలెక్టర్ గారికి సూచించడం జరిగింది అదేవిధంగా ఈరోజు కలెక్టర్కు అర్జీ పెట్టుకోవడం జరిగింది. బిల్డింగ్ల నిర్మాణాలకు వెంచర్ పనులకు అనుమతులు లేకుండా ఆపాలని అధికారులకు నోటీసులు వచ్చిన ఇప్పటివరకు ఆపలేదని ఈ సర్వే నంబర్ పై సరియైన విచారణ చేసి రైతులకు న్యాయం చేయాలని బాధిత రైతు విట్టల్ రెడ్డి కోరుకుంటున్నారు.

# హలో సగర చలో నాగర్ కర్నూల్

## ఫిబ్రవరి 16న జరిగే సగర శంఖారావం విజయవంతం చేయండి




మెదక్ జిల్లా సగర సంఘం ప్రధాన కార్యదర్శి మర్కు నగేష్ సగర పిలుపు

రామాయంపేట మేజర్ న్యూస్ : ఈనెల 16 న ఆదివారం నాడు తెలంగాణ రాష్ట్ర సగర సంఘం ఆధ్వర్యంలో.. నాగర్ కర్నూల్ లో తలపెట్టిన సగర శంఖారావం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మెదక్ జిల్లా సగర సంఘం ప్రధాన కార్యదర్శి మర్కు నగేష్ సగర పిలుపునిచ్చారు. గురువారం నాడు ఆయన రామాయంపేటలో మాట్లాడుతూ సగర జాతి హక్కుల కోసం నిర్వహించతలపెట్టిన నాగర్ కర్నూల్ సగర శంఖారావాన్ని మెదక్ జిల్లాలో సగరులు నివసించే ప్రతి గ్రామం నుండి పెద్ద ఎత్తున సగరులు తరలిరావాలని పేర్కొన్నారు. సగరుల హక్కుల సాధన కోసం మన గళం విప్పడానికి ఇదే సరైన సమయమని, అందుకు ప్రతి ఒక్కరు కంకణబద్ధులై పోరాటానికి సిద్ధం కావాలన్నారు. ఎన్నో ఏళ్లుగా సగరులకు ఎలాంటి రిజర్వేషన్లు లేకుండా నష్టపోతున్నామన్నారు. ముఖ్యంగా బీసీ డీలో ఉన్న సగరులను బిసి ఏ లో కలపాలని, సగర ఫెడరేషన్ ను కార్పొరేషన్ గా ఏర్పాటు చేయాలని, జీవో నెంబర్ 59 ని సవరణ చేసి సగరులకు రిజర్వేషన్ సంఖ్య పెంచాలని, స్థానిక సంస్థల ఎన్నికలలో సగరులకు అత్యధిక సీట్లు కేటాయించాలని, కార్మిక సంక్షేమ మండలి చైర్మన్గా సగరున్నే నియమించాలని, అంతేకాకుండా బీసీల పట్ల శాపంగా మారిన ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్ ను సవరించాలనే తదితర న్యాయమైన డిమాండ్లతో ఈ నాగర్ కర్నూల్ సగర శంఖారావం బహిరంగ సభ నుండి ప్రభుత్వానికి డిమాండ్ చేయబోతున్నామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి సగర యువకులు, పెద్దలు, మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి, సగరుల సత్తా చాటాలని ఆయన కోరారు. మెదక్ జిల్లా నుండి జిల్లా సగర సంగం అధ్యక్షులు సందిల సాయిలు సగర నేతృత్వంలో తరలి వెళ్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.


# అపార్ ఐడీ రూపొందించడంలో..అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీకి గుర్తింపు

## ● తెలంగాణలోనే మొదటి స్థానం అభినందనీయం ● కళాశాల విద్య సంచాలకురాలు దేవసేన,కేంద్ర విద్యా శాఖ డిప్యూటీ సెక్రటరీ రోహిత్ త్రిపాటి ● రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీల వీసీలకు మార్గనిర్దేశం చేసిన, అంబేద్కర్ వర్శిటీ వీసీ ప్రొ. ఘంటా చక్రపాణి










హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి):కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన జాతీయ నూతన విద్యా విధానం 2020 లో భాగంగా అపార్ ఐడీ లను రూపొందించడంలో జాతీయ స్థాయిలో డా. బి. ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయ గుర్తింపు పొందడం గర్వకారణమని రాష్ట్ర కళాశాల విద్య శాఖ సంచాలకురాలు ఏ. దేవసేన, ఐఏఎస్ పేర్కొన్నారు. 2024 25 విద్యా సంవత్సరానికి గాను యూజీసీ ఇచ్చిన మార్గదర్శాకాల ప్రకారం దేశంలో అన్ని విశ్వవిద్యాలయాల్లో తెలంగాణ నుంచి జాతీయ స్థాయిలో డా. బి. ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయ 75 శాతం విద్యార్థులకు అపార్ (ఆటోమేటెడ్ పర్మనెంట్ అకాడమిక్ అకౌంట్ రిజిస్ట్రీ) ఐడీ క్రియేట్ చేశారని వివరించారు. రెండు రోజుల క్రితం జాతీయ స్థాయి లో నిర్వహించిన సమీక్ష కార్యక్రమంలో ఈ విషయాన్ని వెల్లడించారని, డా. బి. ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయ మొదటి స్థానంలో ఉన్నట్లు పేర్కొనడం సంతోషాన్ని ఇచ్చిందన్నారు. ఈ సందర్భాన్ని దృష్టిలో పెట్టుకొని రాష్ట్రంలోని అన్ని విశ్వవిద్యాలయాల విద్యార్థుల కు పూర్తి స్థాయిలో అపార్ ఐడీ క్రియేట్ చేయాలనే లక్ష్యంతో ముందుకు వెళ్లుతున్నట్లు ఆమె వివరించారు. దీంతో దేశంలోని ఏ రెగ్యులర్, ఓపెన్ యూనివర్సిటీ చేయలేని పనిని డా. బి. ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయ ఎలాంటి ప్రణాళికతో సాధించిందో ఓ కేస్ స్టడీగా ఇతర విశ్వవిద్యాలయాలకు డా. బి. ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయ వీసీ ప్రొ. ఘంటా చక్రపాణి తో బుధవారం సాయంత్రం పవర్ పాయింట్ ప్రసెంటేషన్ ఇప్పించారు. ఈ సందర్భంగా వీసీ ప్రొ. ఘంటా చక్రపాణి మాట్లాడుతూ విద్యార్థులకు అడ్మిషన్ సమయంలోనే అపార్ ఐడీ ఆవశ్యకతను వివరిస్తూ సూచనలు, సలహాలు ఇచ్చామని, కేంద్ర కార్యాలయంలో హెల్ప్ డెస్క్, కాల్ సెంటర్ ద్వారా, కంప్యూటర్ సెంటర్ సిబ్బంది ఎప్పటికప్పుడు విద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారని వివరించారు. సాంకేతిక పరమైన సమస్యలు వస్తే నిపుణులు వెంటనే ఆ విద్యార్థికి అవసరమైన సహాయాన్ని అందిస్తూ అపార్ ఐడీ పూర్తి చేసేలా ప్రయత్నం చేశామని దీంతో ఎక్కువ మంది విద్యార్థులు అపార్ ఐడీ పొందేలా చేశామని వెల్లడించారు. తమ విశ్వవిద్యాలయం 2013 నుంచే ఆన్లైన్ లో అడ్మిషన్ ప్రక్రియను ప్రారంభించడం కూడా ఉపయోగపడిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న కేంద్ర విద్యా శాఖ డిప్యూటీ సెక్రటరీ రోహిత్ త్రిపాటి డా. బి. ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొ. వి. బాలకిస్టా రెడ్డి, కార్యదర్శి శ్రీరాం వెంకటేష్,రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీల ఉప కులపతులు, రిజిస్ట్రార్ లు తదితరులు పాల్గొన్నారు.




ఏజెన్సీ అడ్డా పుస్తక ఆవిష్కరణ - అర్చన పురోహిత్, ఉపాసన పురోహిత్, హైదరాబాద్ న్యూస్ సిటీ బ్యూరో ; ఏజెన్సీ అడ్డా - పుస్తక ఆవిష్కరణ, భారతదేశంలో అభివృద్ధి చెందుతున్న ఛ50,000 కోట్ల సేవా పరిశ్రమలో విప్లవాత్మక మార్పులకు సెట్ చేయబడింది. గురువారం హైదరాబాద్లోని టి-హబ్, నాలెడ్జ్ సిటీలో ఏజెన్సీ అడ్డా పుస్తకాన్ని రచయిత అర్చన పురోహిత్, ఏజెన్సీ అడ్డా సహ వ్యవస్థాపకురాలు ఉపాసన పురోహిత్ ఆవిష్కరించారు.




# కాలనీ అభివృద్ధి కాంక్షిస్తూ సత్యనారాయణ స్వామి వ్రతం



కూకట్ పల్లి మేజర్ న్యూస్: సమాజాన్ని భగవంతుడు చల్లగా చూడాలని అందరి అభివృద్ధియే సమాజ అభివృద్ధి అంటూ కాలనీలో అందరూ సుభిక్షంగా ఉండాలని కాంక్షిస్తూ సత్యనారాయణ స్వామి వ్రతానికి శ్రీకారం చుట్టారు. కైతలాపూర్ ప్రాంతంలోని రైన్ బౌ విస్ట తెలుగు బ్రాహ్మణ సంక్షేమ సమితి ఆధ్వర్యంలో గురువారం మాఘ మాస పౌర్ణమి సందర్భంగా సామూహిక శ్రీ సత్యనారాయణ స్వామి వారి వ్రతమును చాలా వైభవంగా పవిత్ర వాతావరణంలో ఘనాపాఠి గరిమెళ్ళ శ్రీనివాస శర్మఆధ్వర్యంలో జరువుకున్నారు. సంక్షేమ సమితి అధ్యక్షులు రఘురాం పాటిబండ , ఉపాధ్యక్షులు రమేశ్ కుమార్ కాకనవరం, సంయుక్త కార్యదర్శి జయరాం కోడూరు, కార్యదర్శి వెంకట హవిర్యాజి సూరి, కార్యవర్గ సభ్యులైన డాక్టర్ రామారావు చదలవాడ, జయంత్ కుమార్ వేలూరి, శ్రీరామ చంద్ర పెద్దిభట్ల, మరియు రామదాసు ఆత్మకూరు తదితర సభ్యులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రేమ పంచిన ప్రేమ దక్కును!

ముషీరాబాద్ మేజర్ న్యూస్ : ప్రేమ మనసును అర్ధం చేసుకునే మెడిసిన్.నిన్నుగా ఆహ్వానించే ఆర్ద్రత.స్నేహానికి మించినది ప్రేమ.ఇది మత్తు కాదు..రీఛార్జ్! ఆనందాల్ని పంచుకోవడానికి ముసురుకున్న భాదను తొలగించేది ప్రేమే!అమలిన ప్రేమ తత్వం ; జీవన బంధాల్ని అర్ధం చేసుకోవడం...ఒక్కప్పుడు..నేడు కామంతో కలిపిన స్నేహమే ప్రేమగా లివింగ్ రిలేషన్ షిప్ గా పరిణామం చెందిందని భావిస్తున్నారు.కానీ బంధంలో ప్రేమ భాద్యత లు కలసి ఉండాలానేదే నిజం.ఇప్పుడు పాస్ లవ్ ల కాలం.శాశ్విత బంధాలు లేవు.సంకేతికత పెరిగిన తరువాత లవ్ కు అర్థం మారిపోలే!వార్తల్లో చూస్తున్నాం ప్రేమ వికృాఎత రూపాలు..దారుణాలు..పేరెంట్ తమ పిల్లల విషయం లో ఆందోళనకు గురవుతున్నారు.ప్రేమ వలలో చిక్కి పేరెంట్స్ కూడా జీవితాల్ని హిసాయపూరితం చేసుకుంటున్నారు.మానవ నైజాన్ని అంచనావేసి బంధాల్ని బలోపేతం చేసుకోవాలి.రెండు వైపులా పదునైనా కత్తి లాంటిది ప్రేమ.మంచికీ ఎంత ఉపయోగమో విధ్వంశానికి అదే దోహదకారి!ప్రేమ పేరుతో సవాలక్ష మోసాలు..అవసరాలు. దారుణాలు తొంగిచూస్తున్నాయి.వాట్సాప్ ఇంటర్నెట్ ఫేస్ బుక్. .ఇంకా బోలెడు టెక్నాలజి ప్రేమ కొత్త పుంతలు తొక్కుతుంది.సమాజ పోకడలని అర్ధం చేసుకుని జాగ్రత్త పడక పోతే ప్రేమ పేరుతొ బతుకుల్ని బుగ్గిపాలు చేసుకోవడం ఖాయం.యూత్ నేడు కెరీర్ పై శ్రద్ధ చూపుతూ తెలివిగా ఉంటు ఫ్యామిలీ పేరెంట్స్ ఫ్రెండ్షిప్ లపై స్పష్టమైన అవగాహనతో ఉంటున్నారు.ఇ ది శుభ పరిణామం .ప్రేమ పంచిన ప్రేమ దక్కును అనేది ముమ్మాటికి నిజం!

## సెయింట్ ఆన్స్ హైస్కూల్లో ఆవేర్నెస్ అండ్ ఇంటరాక్షన్ కార్యక్రమం.....



సిటీబ్యూరో,మేజర్న్యూస్ః నార్త్ జోన్ పరిధిలోని గోపాలపురం పోలీస్ స్టేషన్ పరిధిలోగల సెయింట్ ఆన్స్ హైస్కూల్లో గోపాలపురం డివిజన్ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా 350 మంది విద్యార్థినులకు ఆవేర్నెస్ ప్రొగ్రామ్ అండ్ ఇంటరాక్షన్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా నార్త్ జోన్ డి.సి.పి. ఎస్.రాశ్మి పెరుమల్ పాల్గొని విద్యార్థిలకు తగిన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గోపాలపురం డివిజన్ ఏ.సి.పి. సుబ్బయ్య,ఇన్స్పెక్టర్ నరేష్తోపాటు పాఠశాల యాజమాన్యం టీచర్లు,విద్యార్థినులు పాల్గొన్నారు.

## 16న బాలానందం వేడుకలు..

ముషీరాబాద్,మేజర్న్యూస్ ఃవేయిపున్నముల బాలానందం శీర్షికన ఈనెల 16న 85వసంతాలస బాలానందం వేడుక రవీంద్రభారతిలో ఆదివారం సా.6గం.లకు నిర్వహించనున్నారు. ఆంధ్ర బాలానంద సంఘంచే సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తారు. జేవీకామేశ్వరి(అధ్యక్షులు), కలగ కృష్ణమోహన్,డా.స్వర్ణబాల ఈ వేడుకను సమన్వయం చేస్తున్నారు.

# మహిళ బాక్సర్కు అభినందనలు

## ఎమ్మెల్యే పద్మారావు గౌడ్



హైదరాబాద్ న్యూస్ సిటీ బ్యూరో; నగరానికి చెందిన మహిళా బాక్సర్ సిల్వరి వర్షిత బాక్సింగ్ ఛాంపియన్షిప్ ను సాధించి తెలంగాణా రాష్ట్ర ఉత్తమ మహిళా బాక్సర్ గా షీల్డును కైవసం చేసుకున్న నేపథ్యంలో సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ ఆమెను అభినందించారు. గురువారం మోండా మార్కెట్ లోని తన నివాసంలో కలుసుకున్న వర్షిత ను అభినందించి, రాష్ట్రానికి మంచి పేరు తేవాలని, మున్ముందు రోజుల్లో మరింతగా రాణించాలని పద్మారావు గౌడ్ ఆకాంక్షించారు. ఆమెను తన వంతు ప్రోత్సహిస్తానని పేర్కొన్నారు. బాక్సింగ్ కోచ్ మనోజ్ రెడ్డి కూడా పాల్గొన్నారు.

# ఏడుపాయల జాతరలో పక్క ప్రణాళికతో పార్కింగ్

## - ట్రాఫిక్ అంతరాయం కలవకూడదు - క్షేత్రస్థాయిలో జాతర నిర్వహణ : జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిది: ఏడుపాయల జాతరలో పార్కింగ్ నిర్వహణ పక్కా ప్రణాళికతో జరగాలని కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు.గురువారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు ఏడు-పాయల వనదుర్గ అమ్మవారి జాతర పార్కింగ్ ప్రణాళికపై సంబంధిత అదనపు కలెక్టర్ నగేష్, దేవాదాయ, పోలీస్, గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో సమీక్షించారు. ఈ సందర్భంగా జాతరలో పార్కింగ్ ఏర్పాట్ల ప్రణాళికపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కలెక్టర్ నిశితంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తులకు అసౌకర్యం కలగకుండా ప్రశాంత వాతావరణంలో అమ్మవారిని దర్శించుకునేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. %అ%ముఖ్యంగా జాతర నిర్వహణ ట్రాఫిక్ అంతరాయం కలగకుండా మూడు రోజులు పార్కింగ్ నిర్వహణ పకడ్బందీగా జాతర చర్యలు చేపడుతున్నామన్నారు. జాతరలో సింగల్ యూస్ ప్లాస్టిక్ నిషేధాన్ని పగడ్బందీగా అమలు చేయడానికి గ్రామపంచాయతీ ద్వారా. చర్యలు తీసుకుంటున్నామన్నారు . క్షేత్రస్థాయిలో ఏడుపాయల జాతర నిర్వహణ ప్రదేశాలను అధికారులు పరిశీలించుకుని లోటు పాట్లను సవరించుకొని , పగడ్బందీగా జాతర నిర్వహించాలన్నారు. అనంతరం వనదుర్గ అమ్మవారి జాతర నిర్వహణ వాల్ పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, డిపిఓ యాదయ్య, డీఎస్పీ ప్రసన్నకుమార్, ఏడుపాయల టెంపుల్ కార్యనిర్వాహణాధికారి చంద్రశేఖర్ రెడ్డి, సంబంధిత పోలీస్, దేవాదాయ , పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# జర్నలిజం ముసుగులో బ్లాక్ మెయిల్ ప్రభుత్వ భూమి కబ్జా పట్టించుకోని అధికారులు

**- ఎవరైనా సరే చెప్పిన మాట వింటే మంచిది లేదంటే తప్పుడు న్యూస్ రావడమే తరువాయి - పనిని బట్టి డబ్బులు డిమాండ్ - వార్త రాసిన పేపర్ సంస్థకు ఎవరైనా కంప్లీట్ చేస్తే మరొక పేపర్ లోకి వెళ్లి బ్లాక్మెయిల్ - ఎన్ని కేసులు అయినా చివరకు రౌడీషీటర్ ఓపెన్ అయినా మారని జర్నలిస్ట్ - విసిగిపోతున్న అధికారులు ప్రజలు**

పుల్కల్ మెజర్ న్యూస్.: జర్నలిజం పేరుతో ఒక్క పేపర్ కాకుండా ఎన్నో పేపర్ సంస్థల పనిచేసి అన్నిటిలో తీసివేయగా మళ్లీ ఏదో ఒక పేపర్ సంస్థను పట్టుకొని ఎంతోమంది అధికారులను కాంట్రాక్టర్లను బెదిరిస్తూ బ్లాక్ మెయిల్ చేస్తూ డబ్బులు వసూలు చేస్తూ ఇవ్వకపోతే తప్పుడు వార్తలు రాసి లేనివి ఉన్నట్టు క్రియేట్ చేసుట్లో ఆ జర్నలిస్టు మేధావి మండల కేంద్రానికి సంబంధించిన జర్నలిస్ట్ కావడంతో చాలామంది అధికారులు మాకెందుకులే అనే భయంతో ఉంటున్నారు. గ్రామంలో నలుగురు తాగుబోతు యువకులను వెంబడి వేసుకొని ఏ ఆఫీస్ లో ఏం జరుగుతుందో తెలుసుకొని వారికి భయపెట్టి డబ్బులు వసూలు చేసి వారికి తాపుతూ ఉంటాడు అభం శుభం తెలియని వారికి లేనిపోని మాటలు చెప్పి నమ్మించి బ్లాక్ మెయిల్ చేసి నట్టేట ముంచుతున్న ఒక జర్నలిస్ట్ తన ఆగడాలను ఏ విధంగా కొనసాగిస్తున్నడు యూట్యూబ్ లో పనిచేసే ఇద్దరు వ్యక్తుల అండతో మండలంలో జరిగే వివిధ అభివృద్ధి పనులపై కాంట్రాక్టర్ల పేరు తెలుసుకొని వారికి డబ్బులు డిమాండ్ చేయడం ఇవ్వకపోతే పేపర్ లో రాయడం పరిపాటిగా మారింది మాకెందుకులే ఈ లొల్లి అని అంతో ఇంతో ఇచ్చి దూరం ఉంటున్న వారు కొందరైతే డబ్బులు ఎందుకు ఇవ్వాలని అడిగిన వారిని పేపర్లో వ్రాసి పరువు తీయడం అతని వంతు. ప్రభుత్వ భూమి కబ్జా చేసిన కేసులో కూడా అరెస్టు చేసిన కేసులు అయిన మళ్లీ తాగుబోతు యువకులను పట్టుకొని ప్రభుత్వ భూమి కబ్జాకు పెడుతున్న అధికారులు భయంతో అటువైపు చూడడం లేదు ఈ విషయంపై జిల్లా అధికారులకు తెలిసిన మీడియా కాబట్టి మాకెందుకు అని ఊరుకోవడం జర్నలిస్టు మితిమీరడానికి కారణం జర్నలిస్ట్ పై ఎన్ని కేసులు అయినా చివరకు రౌడీషీటర్ ఓపెన్ అయిన వినడం లేదు అంటే అతను ఎంత దిగజారి బతుకుతున్నారో చూసి ప్రజలు ముక్కున వేలు వేసుకుంటున్నారు అధికారులకు ప్రజలకు తలనొప్పిగా మారిన ఈ బ్లాక్మెయిల్ జర్నలిస్టుపై అధికారులు పేపర్ సంస్థలు చర్యలు తీసుకోవాలని మండలంలోని కాంట్రాక్టర్లు అధికారులు ప్రజలు కోరుకుంటున్నారు.

# పట్టభద్రుల తరపున శాసనమండలిలో మీ గొంతుకగా పోరాడి సాధిస్తారు

# : గోదావరి అంజి రెడ్డి




సంగారెడ్డి మేజర్ న్యూస్ : పట్టభద్రుల తరపున శాసనమండలిలో మీ గొంతుకగా పోరాడి సాధిస్తారు అని సంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షురాలు గోదావరి అంజి రెడ్డి అన్నారు. గురువారం సంగారెడ్డి జిల్లా కార్యాలయంలో సంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి, భారతీయ జనతా మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు శిల్పా రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఉమ్మడి కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ పట్టభద్రుల బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి చిన్నమలై అంజిరెడ్డికి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షురాలు గోదావరి అంజి రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గోదావరి అంజిరెడ్డి మాట్లాడుతూ.. పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అయినటువంటి అంజిరెడ్డి తరపున టీచర్ ఎమ్మెల్సీ మల్కా కొమరయ్య ప్రచారంలో భాగంగా సంగారెడ్డి నియోజకవర్గం కంది శివారులోని ఎల్ఎన్ కన్వెన్షన్ లో శుక్రవారం ఉదయం 11 గంటలకు కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు జి. కిషన్ రెడ్డి, మెదక్ ఎంపీ రఘునందన్ రావు, ఎమ్మెల్యే పైల్స్ శంకర్ రావు హాజరవుతారని తెలిపారు. అలాగే మధ్యాహ్నం 3 గంటలకు పటాన్చెరు నియోజకవర్గం రామచంద్రపురంలోని శ్రీ కన్వెన్షన్ పట్టభద్రులను, టీచర్ల సమావేశంలో పాల్గొంటారని తెలిపారు. సామాన్య ఓటర్లు దేశ రాజధాని ఢిల్లీలో బీజేపీ జెండా ఎగవేసిందని అదేవిధంగా మేధావులైన పట్టభద్రులు కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పి బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి చిన్నమలై అంజిరెడ్డికి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించగలరని కోరారు. పట్టభద్రుల తరఫున శాసనమండలిలో మీ గొంతుకగా పోరాడి సాధిస్తారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం నూతన గౌరవ వేతనం 5 వేలు ఇస్తానని చెప్పి మోసం చేయడం జరిగిందని, వారందరి న్యాయవాదుల సమస్యలపైన పోరాటం చేస్తారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో ఎన్నో వాగ్దానాలు ఇచ్చి ప్రతి ఒక్కరిని మోసం చేసి గద్దెనెక్కిందని, కాంగ్రెస్ ప్రభుత్వానికి ఈ ఎమ్మెల్సీ ఓటు ద్వారా ప్రతి ఒక్క పట్టభద్రులు, న్యాయవాదులు, ఉపాధ్యాయులు బుద్ధి చెప్పాలని కోరారు. అదేవిధంగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మల్కా కుమారయ్యను టీచర్లు అందరూ ఆదరించి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పోచారం రాములు, వెంకట నరసింహారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మాణిక్ రావు, కులుకూరి రాజశేఖర్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి డాక్టర్ రాజు గౌడ్, జిల్లా కార్యాలయ కార్యదర్శి దోమల విజయకుమార్, జిల్లా యువ మోర్చా అధ్యక్షులు ప్రవీణ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిష్టాపన ఉత్సవాలకు

## సిద్ధమైన పూరి జగన్నాథ ఆలయం

**- ఐదు రోజులపాటు కొనసాగనున్న ఉత్సవాలు**
**- సర్వం సిద్ధం చేసిన ఆలయ కమిటీ**





జిన్నారం మేజర్ న్యూస్ : బొల్లారం మున్సిపల్ లోని వైయస్సార్ కాలనీ పూరి జగన్నాథ్ ఆలయం ఐదు రోజుల పార్శ్వ మందిరాల ప్రతిష్టాపన ఉత్సవాలకు సర్వం సిద్ధం చేశారు.ఆలయ కమిటీ చైర్మన్ కొలన్ రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఉత్సవాలకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.నేటి నుంచి ఐదు రోజులపాటు ఆలయంలో విశేష పూజలతో ప్రతిష్టాపన ఉత్సవాలను నిర్వహించనున్నారు.గర్భగుడుల్లో ఆంజనేయస్వామి, లక్ష్మీదేవి, గణపతి, శివాలయం, దుర్గాదేవి, నవగ్రహ విగ్రహాలను ప్రతిష్టించనున్నారు.ఈ క్రతువుల్లో ఒడిశా రాష్ట్రానికి చెందిన పూరి జగన్నాథ్ ఆలయ విశేష పండితులు హాజరుకానున్నారు. ఐదు రోజులపాటు జరిగే ఉత్సవాల్లో... 14న ప్రతిష్టాపన ఉత్సవాలు ప్రారంభమవుతాయి, 15న కలశ శోభాయాత్ర, యజ్ఞమండప ఘాట్ స్థాపన, 16న మంగళ్ చరణ్ మార్గం, 17న నారాయణ పూజ శ్రీ మందిర్ గర్వ గృహ ప్రతిష్టాపన, 18న రుద్రాభిషేక పూజలను అదేవిధంగా ప్రతిరోజు సాయంత్రం ప్రసాద్ సేవన్ సంస్కృతిక కార్యక్రమాలను ప్రత్యేకంగా నిర్వహించనున్నారు. ప్రతిరోజు ఉదయం, సాయంత్రం వేళల్లో ప్రత్యేక పూజలు కొనసాగనున్నాయి. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి పూరి జగన్నాథుడి ఆశీస్సులు పొంది ఉత్సవాలను విజయవంతం చేయాలని ఆలయ కమిటీ చైర్మన్ కొలన్ రవీందర్ రెడ్డి,కమిటీ సభ్యులు కోరారు.

# పారిశుధ్య కార్మికుడి మృతికి సంతాపం

## అంత్యక్రియలకు ఆర్థిక సహాయం అందించిన : కెజెఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపల్ ప్రాంతం చెందిన లక్ష్మయ్య ఓల్డ్ బస్తి వయసు (56) సంవత్సరాలు బొల్లారం గ్రామపంచాయతీ ఏర్పాటైన నుంచి ఇప్పటి మున్సిపాలిటీ వరకు గ్రామాన్ని ఎంతో శుభ్రంగా ఉంచేందుకు విధులు నిర్వహించేవాడు.గత ఆరు నెలలుగా ఆరోగ్యం బాగాలేక ఇంటి దగ్గర ఉన్న లక్ష్మయ్య గురువారం ఉదయం కన్నుమూశాడు. అది తెలుసుకున్న బొల్లారం బిజెపి టౌన్ అధ్యక్షుడు కేజెఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి అతని కుటుంబ సభ్యులను కలిసి సానుభూతి తెలుపుతూ ఆ కుటుంబ సభ్యులకు లక్ష్మయ్య అంత్యక్రియల కోసం పదివేల రూపాయలు సహాయం చేయడం జరిగింది.కెజె ఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ బొల్లారం మున్సిపల్ ని ఎప్పుడు శుభ్రంగా ఉంచేందుకు కష్టపడి పని చేసేవాడని అందరితో సంతోషంగా కలిసిమెలిసి ఉండేవాడు అని ఆయన సేవలను గుర్తు చేసుకున్నారు. లక్ష్మయ్య మృతి చెందడంతో చాలా బాధాకరం అని అన్నారు. సాటి గ్రామస్థుడిగా ఆయన మృతికి ఆవేదన వ్యక్తం చేస్తూ తన వంతుగా అంత్యక్రియలకు సాహయం చేయడం జరిగిందని చెప్పారు.